www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:01, ఆదివారం, 22.10. 2023




## మహిళా రిజర్వేషన్ల అమలుకు న్యాయపోరాటం

**భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**విశాల భారతి, హైదరాబాద్:**

మహిళా రిజర్వేషన్ల చట్టం వెంటనే అమలు చేసేందుకు, భారత్ జాగృతి తరఫున న్యాయపోరాటం చేసేందుకు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, న్యాయ నిపుణుల సలహా మేరకు సుప్రీం కోర్టులో ఈ అంశంపై పెండింగ్ లో ఉన్నపిటిషన్ లో ఇంప్లీడ్ అవుతామని ఆ సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ల కోసం పోరాటం చేసి సాధించిన తాము వాటిని అమలు చేయించడానికి కూడా మరో పోరాటానికి సిద్ధమయ్యామని స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ బిల్లును 'నారీ శక్తి వందన్ అధి నియమ్' పేరుతో కేంద్రం సెప్టెంబర్ 19న లోక్‌సభలో, సెప్టెంబరు 21న రాజ్యసభలో ప్రవేశ పెట్టింది. ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదించడంతో మూడు దశాబ్ధాల నిరీక్షణకు తెరపడినట్లయింది. అయితే జనగణన, డీలిమిటేషన్ తర్వాతే మహిళా

..మిగతా 2 లో



## 'తుమ్మ' ల ముల్లు కావాలా... పువ్వుల్లో పెట్టుకునే 'పువ్వాడ' కావాలా?

- ఖమ్మం ప్రజలు విపక్షాల మాటలు విని ఆగం కావొద్దు
- మళ్లీ వచ్చేది 100 శాతం బీఆర్ఎస్ సర్కారే
- కొత్తగూడెం సభలో సీఎం కేసీఆర్

**విశాలభారతి, హైదరాబాద్:**

"తుమ్మల'ను టార్గెట్ చేస్తూ సీఎం కేసీఆర్ చెలరేగిపోయారు. తుమ్మలు.. తుప్పలతో పనులు కావంటూ సెటైర్లు విసిరారు. నేనే మంత్రి పదవి ఇచ్చి తుమ్మలను గౌరవిస్తే... తన వల్లే నాకు మంత్రి పదవి వచ్చిదంటూ మాట్లాడారని కేసీఆర్ విరుచుకుపడ్డారు. అందుకే ఖమ్మం ప్రజలు తుమ్మ ముల్లు కావాలా.. పువ్వులాంటి పువ్వాడ కావాలో తేల్చుకోవాలంటూ బంతిని వారి కోర్టులో విసిరారు. అదే సమయంలో పొంగులేటిని టార్గెట్ చేస్తూ రెచ్చిపోయారు గులాబీ దళపతి. రాబోయేది ప్రాంతీయ పార్టీల హవానే "అని కేసీఆర్‌స్పష్టం చేశారు.

ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్‌పాల్గొన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పువ్వాడ అజయ్‌కుమార్‌కు మెడికల్ ఉన్నది. అయినా కూడా నాతో కొట్లాడి పట్టు బట్టి ఖమ్మానికి కూడా ప్రభుత్వ మెడికల్ కాలేజీ పెట్టించిన ఘనత ఆయనకే చెందుతుంది. రవాణాశాఖ మంత్రిగా ఉన్నందుకు అడ్వాంటేజ్ తీసుకున్నడు. హైటెక్ట్ బస్టాండు కట్టిండు. రూ.40కోట్లతో ఆర్టీసీ కల్యాణమండపం కట్టించిండు. ఇవన్నీ పనులు క్రమపద్ధతి ప్రకారం.. కమిట్‌మెంట్‌తో పని చేస్తే ఇలా తయారవుతుంది. బయటకు కూడా ఇలాగే ఖమ్మం పట్టణంలాగే కనీస వసతులు తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు జరుగుతున్నయ్' అన్నారు.

**మరోసారి సాహిత్య పటిమ చూపిన కేసీఆర్**

ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలను ఉద్దేశించిన చేసిన పదాలు

..మిగతా 2 లో

### ఇన్వర్టర్ లేదు.. జనరేటర్ లేదు..

'మంచినీళ్ల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. పక్కనే పాలేరు రిజర్వాయర్ ఉన్నా వారినికి ఒకసారి నీళ్లు వచ్చేది. బిందెలతో యుద్ధాలు జరిగేవి. ఇవాళ 75వేల ట్యాప్ కన్నెన్లు ఖమ్మం ఉన్నయ్. ఒక్క రూపాయికే పేదలకు కనెక్షన్ ఇచ్చేలా పాలసీ తీసుకువచ్చాం. గతంలో కరెంటు ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచన చేయాలి. గతంలో ప్రతి ఇంట్లో ఇన్వర్టర్, కన్వర్టర్, స్టెబిలైజర్, కలిగిన వారైతే జనరేటర్ ఉండేవి. ఇవాళ ఇన్వర్టర్ లేదు.. కన్వర్టర్ లేదు.. లో వోల్టేజీ లేదు.. కాలిపోయే పరిస్థితి లేదు. ఇక్కడ మంచి ఎమ్మెల్యే, ఎంపీలు ఉన్నారు. రూ.300కోట్లతో రఘునాథపాలెం మండలాన్ని అద్భుతంగా చేశారు. రఘునాథపాలెంలో వెతుకుదామంటే ఇవాళ మట్టిరోడ్డు లేదు. ఒకప్పుడు మట్టికొట్టుకుపోయిన రోడ్లే ఉండేవి. ప్రతి గ్రామానికి బీటీరోడ్డు వేయించి.. కొత్త 20 గ్రామ పంచాయతీలు చేయించి అద్భుతంగా రూరల్ మండలాన్ని తీర్చిదిద్దారు అజయ్‌కుమార్. ప్రభుత్వానికి ఉన్న విజన్.. అజయ్ మిషన్ తోడైతేనే అభివృద్ధి జరిగింది' సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## హుజూరాబాద్ ఫలితాలే రిపీట్ అవుతాయ్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కామెంట్స్
- ఒక వేళ కాంగ్రెస్‌వస్తే 'పొయిలో పడ్డ' సామెతే..
- రుణమాఫీతో30 శాతం రైతులకు కూడా లాభం కాలే.



**విశాల భారతి, హైదరాబాద్:**

వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని, హుజూరాబాద్ ఫలితాలే రిపీట్ అవుతాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీతో 30 శాతం మంది రైతులకు కూడా లాభం జరగలేదన్నారు. ఉస్మానియా ఆస్పత్రికి తాళాలు వేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. టీఎస్పీఎస్సీ విఫలమైందని, 17 పరీక్షలు వాయిదా పడ్డాయని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ చూస్తే కడుపు తరుక్కుపోతుందన్నారు. మెడిగడ్డ బ్యారేజ్ లో ఉన్న 10 టీఎంసీ ల వాటర్ ఖాళీ చేశారని అన్నారు. భద్రాచలం సీతారామ కళ్యాణనికి ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ కనీసం వెళ్ళడం లేదన్నారు. మనుమడిని భద్రాచలం పంపడం ఎంత వరకు కరెక్ట్ ? అని ప్రశ్నించారు. శాసన సభ ఎన్నికలు ఎటు దారి తీస్తాయో తెలియని పరిస్థితి అన్నారు. ఎన్నికల

..మిగతా 2 లో



## 'నువ్వు గజ్వేల్‌లో వేలు పెడితే.. నేను సిద్ధిపేటలో వేలు పెడతా'

- మంత్రి హరీశ్‌రావుకు బీజేపీ నేత ఈటల కౌంటర్
- బీఆర్ఎస్ గెలిస్తే ఒంటి మీద బట్టలుండవని కామెంట్
- కేసీఆర్‌ను ఓడించి తీరుతానని ధీమా

**విశాల భారతి, హైదరాబాద్:**

మంత్రి హరీశ్ రావు తనకు వ్యతిరేకంగా గజ్వేల్‌లో ప్రచారం చేస్తే.. హరీశ్‌కు వ్యతిరేకంగా తాను సిద్ధిపేటలో ప్రచారం నిర్వహిస్తానని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హెచ్చరించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఈటల పలు విమర్శలు గుప్పించారు. ఆదివారం ఆయన గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తానూ కేసీఆర్ బాధితుడినేనని వ్యాఖ్యానించారు. గజ్వేల్‌లోని ప్రతి ఇంట్లో కేసీఆర్ బాధితులు వున్నారని.. వారందరికీ అండగా నిలుస్తానని ఈటల హామీ ఇచ్చారు. గజ్వేల్‌లో తాను తిరిగిన ప్రతి చోటా ప్రజలు తమ ఓట్లు నాకే వేస్తానని అంటున్నారని .. అక్కడే కేసీఆర్ ఓటమి ఖాయమైందని రాజేందర్ జోస్యం చెప్పారు. పదేళ్లలో కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజలు గుర్తుకురాలేదని.. ఎన్నికల సమయంలో గుర్తొస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తాను గజ్వేల్‌లో పోటీ చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రాజేందర్ పేర్కొన్నారు. ఇదే సమయంలో అధికారులు చట్టప్రకారం నడుచుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ ప్రాంతంలో 30 వేల మంది రైతులు భూములను కోల్పోయారని ఈటల రాజేందర్ ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేదల నుంచి భూములు లాక్కుని ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్తుతున్నారన్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గజ్వేల్ ఎన్నికలు జరగాలన్నారు. మీ బెదిరింపులు, ప్రలోభాలు, డబ్బు సంచులు ఇస్తే హుజురాబాద్ లో జరిగిన సీనే రిపీట్ అవుతుందన్నారు. గజ్వేల్ ప్రజలు సీఎం కేసీఆర్ ని కసితో ఓడిస్తారన్నారు. పొరపాటున సీఎం కేసీఆర్ గెలిస్తే ఒంటిపై ఉన్న బట్టలు కూడా మిగలవు అని

..మిగతా 2 లో

## మాదిగలపై ప్రధానికి చిత్తశుద్ధి లేదు..

- బీఆర్ఎస్ నేత, మంత్రి హరీశ్‌రావు
- తొమ్మిదిన్నరేండ్లుగా ఎస్సీ వర్గీకరణపై డిలే ఎందుకు?
- క్లారిటీ ఇచ్చినంకనే హైదరాబాద్ లో అడుగుపెట్టాలి

**విశాల భారతి, హైదరాబాద్:**

ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ఏర్పాటు అయ్యాక రెండు సార్లు కేంద్రానికి తీర్మానం చేసి పంపించామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం ఆయన ఇందిరా పార్క్ వద్ద మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో ఎస్సీ వర్గీకరణపై తాత్సారం చేస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా తెలంగాణకు వస్తున్న మోడీ దీనిపై

..మిగతా 2 లో



## కాళేశ్వరం కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అందుకే కొట్టుకుపోయింది

- త్వరలో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అంతే..
- రాక్షసపాలనను అంతం చేద్దాం: కోదండరామ్



**విశాలభారతి, హైదరాబాద్:**

కాళేశ్వరం ప్రాజెక్టు కాదని, కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అని, కాంట్రాక్టర్ల జేబులు నింపే ప్రాజెక్ట్ అయ్యిందని జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ విమర్శించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం ఇరిగేషన్‌పై లక్ష కోట్లు ఖర్చుపెట్టినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఆయన ఆరోపణలు గుప్పించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో రూ.25 వేల కోట్లు గల్లంతయ్యాయని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పనికిరాకుండా పోయాయని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టినప్పుడు

..మిగతా 2 లో

## హస్తం.. అదిరిపోయే వ్యూహం

- రంగంలోకి కర్ణాటక మంత్రులు
- 10 మంది మినిస్టర్లు తెలంగాణకు..
- 48 నియోజకవర్గాలకు పరిశీలకులు
- కర్ణాటక తరహా ప్లాన్ మనరాష్ట్రంలో
- ఖర్గే, రాహుల్ ఆధ్వర్యంలోనే వ్యూహం



# హుజూరాబాద్ ఫలితాలే రిపీట్ అవుతాయ్

మొదటిపేజీ తరువాయి

వ్యవస్థను కేసీఆర్ చిద్రం చేశారని తెలిపారు. కామారెడ్డిలో, గజ్వేల్ లో కేసీఆర్ ఓడిపోతారని తెలిపారు. హుజూరాబాద్ ఫలితాలే రిపీట్ అవుతాయన్నారు. దేశంలో అన్ని సమస్యలకూ మూల కారణం కాంగ్రెస్ అని మండిపడ్డారు. గ్యారెంటీలతో కర్ణాటకలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్.. ప్రజల వ్యతిరేకత మూట కట్టుకుందని కీలక వ్యాఖ్యలు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి కాంగ్రెస్ డబ్బులు వసూలు చేస్తుందని ఆరోపించారు. 88 మంది అభ్యర్థులను ప్రకటించామన్నారు. మిగతా సీట్లను రెండు రోజుల్లో ప్రకటిస్తామన్నారు. ఈ రోజు రాత్రికి మిగతా సీట్లు ప్రకటిస్తామని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. పొత్తు ధర్మంగా జనసేనతో కలిసి పనిచేయాలని నిర్ణయించామన్నారు. కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటే ఈ రోజు సాయంత్రం వరకు సీబీఐ విచారణకు ఆదేశించే భాద్యత నాది అన్నారు. సీబీఐ నేరుగా దర్యాప్తు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. రెండు గంటలకు సీఎం కేసీఆర్ సీబీఐ దర్యాప్తు చేయాలని సంతకం చేస్తే 4 గంటల లోపు సీబీఐ దర్యాప్తు కు ఆదేశించే బాధ్యత నాదన్నారు.

# 'తుమ్మ' ల ముల్లు కావాలా... పువ్వుల్లో పెట్టుకునే 'పువ్వాడా' కావాలా?

మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశంగా మారాయి. చిన్నయసూరి రాసిన పంచతంత్రంలో కరటక, దమనకులు అనేవి రెండు జిత్తులమారి గుంట నక్కలు. మోసకారి మాటలతో తంపులు పెట్టడం వాటి ప్రత్యేకత. నయవంచనతో పబ్బం గడుపుకోవాలని చూస్తుంటాయి. చివరికి తాము తీసిన గోతిలో తామే పడుతాయి. ఇవి దుష్టబుద్ధి గల నక్కలు. అవసరమైనచోట ప్రాణ మిత్రులుగా నటిస్తూ, సహాయం చేస్తున్నట్టు కనిపిస్తూనే మోసం చేసే లక్షణాలున్నాయి ఈ కరటకుడు, దమనకుడు పాత్రలకు. అలాంటి పదాలు కేసీఆర్ నోట రావడంతో అంతా షాక్ అయ్యారు. ప్రతిపక్ష పార్టీల మోసకారి మాటలు నమ్మొద్దు చెప్పే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ఈ వ్యాఖ్యలు ప్రయోగించడం విశేషం. దీంతో మరోసారి సాహిత్యంపై కేసీఆర్‌కు అవగాహన ఏపాటిదో అర్థమవుతుంది.

**'బీఆర్ఎస్ దే అధికారం'**

ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారమని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో సింగరేణి టర్నోవర్ రూ.11 వేల కోట్లు మాత్రమే ఉండేది. సమైక్య రాష్ట్రం ఉంటే కొత్తగూడెం జిల్లా వచ్చేది కాదు. కొత్తగూడేనికి ప్రభుత్వ వైద్య కళాశాల వచ్చింది. ఈ నియోజకవర్గంలో 13,500 ఎకరాల పోడు భూమికి పట్టాలిచ్చాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కానిది బీఆర్ఎస్ హయాంలో చేసి చూపించాం. సీతారామ ప్రాజెక్టు 70 శాతం పూర్తైంది. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. నేనే వచ్చి సీతారామ ప్రాజెక్టు పూర్తి ప్రారంభిస్తా.' అని కేసీఆర్ తెలిపారు. ఎన్నికల సమయంలో కొన్ని పార్టీల నేతలు ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు బూతులు తిడుతూ, అబద్ధాలు చెబుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. ఎన్నికల్లో అభ్యర్థి గుణగణాలు చూసి ఓటెయ్యాలని, అభ్యర్థి వెనుక ఏ పార్టీ ఉంటుంది, ఆ పార్టీ వైఖరి, చరిత్ర చూసి వారిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ వల్లే కేంద్రానికి సింగరేణి వాటా**

తెలంగాణకు కొంగు బంగారం మన సింగరేణి గనులు. 134 ఏళ్ల చరిత్ర గల సింగరేణి సంస్థ వందకు వంద శాతం మనకే ఉండేదని సీఎం కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలకు కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి, 30 40 ఏళ్లు అవి తిరిగి చెల్లించలేదని అన్నారు. అందుకే సమైక్య రాష్ట్రంలో కేంద్రానికి 49 శాతం వాటా వెళ్లిందని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన వెంటనే సింగరేణి రూపురేఖలే మార్చేశామని, సంస్థ టర్నోవర్ రూ.33 వేల కోట్లకు తీసుకుపోయామని వివరించారు.

# మహిళా రిజర్వేషన్ల అమలుకు న్యాయపోరాటం

మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్ల బిల్లు అమల్లోకి రానుంది.అయితే, మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని తక్షణ అమలు కోసం పలు రాజకీయ పార్టీలు, సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే పలు పార్టీలు, సంస్థలు కోర్టుకు వెళ్లాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్పందించాలని, 2024 సార్వత్రిక ఎన్నికల నుంచి రిజర్వేషన్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ అంశంపై సుప్రీం కోర్టు విచారణ జరుపుతున్న నేపథ్యంలో భారత్ జాగృతి తరపున తాము కూడా న్యాయపరంగా ముందుకెళ్లే అంశంపై చర్చలు జరుపుతున్నామన్నారు కవిత. న్యాయ నిపుణుల సలహా మేరకు అత్యున్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌లో తాము ఇంప్లీడ్ అవుతామని కవిత ప్రకటించారు.

# కాళేశ్వరం కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అందుకే కొట్టుకుపోయింది

మొదటిపేజీ తరువాయి

గ్రామస్థుల దగ్గర తక్కువ డబ్బులకే భూములు గుంజుకున్నారని, వారికి న్యాయం జరగకుండానే రాత్రిపూట కొట్టి బుల్డోజర్లతో కూల్చి గ్రామాన్ని ఖాళీ చేయించారని, కానీ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.కేసీఆర్ మళ్లీ గెలిస్తే చిప్ప చేతికి వస్తదని, తెలంగాణను సరి చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోదండరామ్ అన్నారు. ప్రజాస్వామిక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడాలని కాంగ్రెస్‌కు కొన్ని డిమాండ్లతో సంపూర్ణ మద్దతు తెలిపామని వెల్లడించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కొట్టుకపోతుందో ఈ గవర్నమెంట్ కూడా అలాగే కొట్టుకుపోతుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాక్షస పాలన అంతం చేయడానికి మనం పూనుకుందాం. గెలవాల్సింది నువ్వు నేను కాదు. గెలవాల్సింది తెలంగాణ ప్రజలు. హుస్నాబాద్ నుంచి ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్‌ను గెలిపించుకోవాలి" అని ఓటర్లను కోరారు.

# మాదిగలపై ప్రధానికి చిత్తశుద్ధి లేదు..

మొదటిపేజీ తరువాయి

సమాధానం చెప్పి రావాలన్నారు మంత్రి హరీష్‌రావు. మాదిగల పై మోడీకి చిత్తశుద్ధి లేదని, కేసీఆర్ ఎన్నో సార్లు అడిగినా మోడీ పట్టించుకోవడం లేదన్నారు. తీర్మానం ప్రతిని ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి చేత మోడీకి ఇచ్చామని, కానీ మోడీ పట్టించుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత జాతీయ స్థాయి లో మన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు మంత్రి హరీష్ రావు. అప్పుడు ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని, తెలంగాణ రాగానే కొంతమంది పదవులు వదిలేసి మిమ్మల్ని పట్టించుకోకుండా వెళ్లారన్నారు. మాదిగల ఆత్మగౌరవం పెరగాలని, రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో మాదిగల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సదా లక్ష్మి విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తదని, ఎస్సీల కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, మాదిగలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో గాని ఇతర అవకాశాలు మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం కోసం సీఎం దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు వరాల జల్లు కురిపించారు.

# 'నువ్వు గజ్వేల్‌లో వేలు పెడితే .. నేను సిద్దిపేటలో వేలు పెడతా'

మొదటిపేజీ తరువాయి

ఆయన వ్యాఖ్యానించారు. సర్వేకి అందని ఫలితం గజ్వేల్ లో రాబోతుందన్నారు ఈటల.

ఉద్యోగ నోటిఫికేషన్లు రాక.. నిరుద్యోగులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరు మీద లాక్కున్న భూములకు ఇంతవరకు పరిహారం అందించలేదని ఈటల అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. "ప్రైవేటు కంపెనీల కోం పేదల భూములు లాక్కొన్ని కేసీఆర్ సర్కార్ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోంది. ప్రాజెక్టుల వద్ద టూరిజం పేరుతో మళ్లీ భూముల్ని లాక్కుంటున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే లాక్కున్న భూములన్నీ తిరిగి ఇచ్చేస్తాం. రైతుల నుంచి భూముల్ని లాక్కుని అందులో వారినే కూలీలుగా మారుస్తున్నారు.మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తానని వారి కోసం కంపెనీలు ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు పట్టించుకోలేదు. కేసీఆర్ ను మళ్లీ గెలిపిస్తే ప్రజల బతుకులు ఆగం అవుతాయి" అని ఈటల హెచ్చరించారు.

# బీఆర్ఎస్ కు గట్టి షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన నారాయణపేట జెడ్పీ చైర్ పర్సన్ వనజ
- మక్తల్ కు చెందిన పలువురు సర్పంచ్ లు కూడా..
- రేవంత్ సమక్షంలో చేరిక..



**విశాలభారతి, హైదరాబాద్:** నారాయణపేట జడ్పీచైర్ పర్సన్ వనజ కాంగ్రెస్‌లో చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు మక్తల్ నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచ్‌లు కూడా కాంగ్రెస్‌లో చేరారు.

6న కొడంగల్, 10న కామారెడ్డిలో రేవంత్ నామినేషన్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ నియోజవర్గం నుంచి బరిలోకి దిగుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నవంబర్ 6న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పదో తేదీన కామారెడ్డి స్థానానికి నామినేషన్ వేస్తారని, అదే రోజున కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య కామారెడ్డిలో పర్యటించనున్నట్లు తెలిపాయి. మరోవైపు ఆదివారం 60 మంది అభ్యర్థులకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పార్టీ బీ ఫారాలు అందజేశారు. మరో 37 మంది అభ్యర్థులు బీఫారాలు తీసుకోవాల్సి ఉంది.



# కాంగ్రెస్ బీఫామ్స్ పంపిణీ షురూ

- ఫస్ట్‌బీ ఫాం అందుకున్న బోయ నగేశ్
- నేటి నుంచి జోరందుకోనున్న నామినేషన్లు

**విశాల భారతి, హైదరాబాద్:** గాంధీ భవన్ లో ఆదివారం బీఫామ్ ల పంపిణీ సందడి షురూ అయ్యింది. నామినేషన్ల పర్వం మొదలైన రెండు రోజుల తర్వాత కాంగ్రెస్ బీ ఫామ్ ల పంపిణీ మొదలు పెట్టడం విశేషం. రేపటి నుంచి నామినేషన్లు జోరందుకోనుండడంతో గాంధీ భవన్ లో కాంగ్రెస్ నేతలకు బీ ఫామ్ లు అందజేస్తున్నారు. మొత్తం 100 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంకా 19 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. గాంధీ భవన్ లో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ అభ్యర్థులకు బీ ఫాంలు పంపిణీ చేస్తున్నారు. చాంద్రాయణ గుట్ట అభ్యర్థి బోయ నగేశ్ ఫస్ట్‌బీ ఫాం తీసుకున్నారు. సిర్పూర్ అభ్యర్థి రవి శ్రీనివాస్ , నిర్మల్ అభ్యర్థి శ్రీహరి రావు తరపున ఆయన కుమార్తె బీ ఫాం తీసుకున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి గద్దర్ కుమార్తె వెన్నెల బీ ఫాం అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ థర్డ్‌లిస్ట్ ఆదివారం విడుదల చేస్తారనుకున్నా.. చేయలేదు. ఇప్పటికే అభ్యర్థులు ఖరారు కాగా.. అందులోనే సీపీఐకి కేటాయించిన ఒక స్థానం కూడా ఉంటుంది. మూడో జాబితా విడుదలైతే కాంగ్రెస్ లో మరిన్ని అలకలు బయటపడే అవకాశముంది.

# కాళేశ్వరం కాంట్రాక్టర్ల ప్రాజెక్టు

- అందుకే కొట్టుకుపోయింది
- త్వరలో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అంతే..
- రాక్షసపాలనను అంతం చేద్దాం
- టీజేఎస్ అధినేత కోదండరామ్

**విశాలభారతి, హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు కాదని, కాంట్రాక్టర్ల ప్రాజెక్టు అని, కాంట్రాక్టర్ల జేబులు నింపే ప్రాజెక్ట్ అయ్యిందని జనసమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ విమర్శించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం ఇరిగేషన్‌పై లక్ష కోట్లు ఖర్చుపెట్టినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఆయన ఆరోపణలు గుప్పించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో రూ.25 వేల కోట్లు గల్లంతయ్యాయని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పనికిరాకుండా పోయాయని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టినప్పుడు గ్రామస్థుల దగ్గర తక్కువ డబ్బులకే భూములు గుంజుకున్నారని, వారికి న్యాయం జరగకుండానే రాత్రిపూట కొట్టి బుల్డోజర్లతో కూల్చి గ్రామాన్ని ఖాళీ చేయించారని, కానీ ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే చిప్ప చేతికి వస్తదని, తెలంగాణను సరి చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోదండరామ్ అన్నారు. ప్రజాస్వామిక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడాలని కాంగ్రెస్‌కు కొన్ని డిమాండ్లతో సంపూర్ణ మద్దతు తెలిపామని వెల్లడించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కొట్టుకపోతుందో ఈ గవర్నమెంట్ కూడా అలాగే కొట్టుకుపోతుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాక్షస పాలన అంతం చేయడానికి మనం పూనుకుందాం. గెలవాల్సింది నువ్వు నేను కాదు. గెలవాల్సింది తెలంగాణ ప్రజలు. హుస్నాబాద్ నుంచి ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్‌ను గెలిపించుకోవాలి" అని ఓటర్లను కోరారు.

# 'అబద్ధాలే మీ ఆయుధాలు.. వంచనలే మీ సిద్ధాంతాలు'

**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన రేవంత్‌రెడ్డి ట్వీట్**

**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్వీట్ వైరల్ గా మారింది. కేసీఆర్ ను విమర్శిస్తూ రేవంత్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. 'అబద్ధాలే ఆయుధాలు.. వంచనలే మీ సిద్ధాంతాలు... నాటకాలే మీకు తెల్సిన విద్యలు.. అంటూ రేవంత్ రెడ్డి తాజాగా చేసిన ట్వీట్ బీఆర్ఎస్ ను సూటిగా తాకేలా ఉంది. ఇదే ట్వీట్.... దీంతో పాటు మీరు ఇచ్చిన హామీలకు లెక్కలేదు... మీకింకా పాలించే హక్కులేదు.. ఈ గడ్డ మరవదు... మీరు పెట్టిన గోస... మీపై లేనే లేదు భరోసా...ముక్కు నేలకు రాసినా ... పొర్లి... పొర్లి దండాలు పెట్టినా..



పారవు మీ పాచికలు ... తప్పవు మీరు శంకగిరి మాన్యాలు" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది.



# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిన ఓయూ, కేయూ విద్యార్థి నేతలు**

**విశాల భారతి, హైదరాబాద్:** కాంగ్రెస్‌పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. ఆదివారం జూబ్లీహిల్స్ లోని పీసీసీ చీఫ్‌రేవంత్‌రెడ్డి నివాసంలో హస్తం కండువాలు కప్పుకునన్నారు. ఓయూ విద్యార్థి నేత కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో ఓయూ, కేయూ విద్యార్థి సంఘాల నేతలు, పరిశోధక విద్యార్థులు భారీ సంఖ్యలో పార్టీలో చేరారు. తెలంగాణ విద్యార్థి సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల సతీష్, ఎస్ఎఫ్ఐ మాజీ ఓయూ ప్రెసిడెంట్‌డాక్టర్‌మాండ్ల రవి, టీవైఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రాజ్, టీవీఎస్ కాకతీయ యూనివర్సిటీ నేత కూనూరి రంజిత్, టీఎస్‌పీ జేఏసీ స్టేట్ చైర్మన్ కె.చంద్రశేఖర్, ఇతర విద్యార్థి సంఘాల నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు.

**కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అనుచరులు చేరిక**

కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అనుచరులు పల్లెగడ్డ వెంకటయ్య, గడ్డం రవి, చందు, నర్సింహులు గౌడ్, మద్దూరు మండలానికి చెందిన పలువురు కార్యకర్తలు బీఆరెస్ నుంచి కాంగ్రెస్ లో పార్టీలో చేరారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌దొడ్ల ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ డి.వెంకట్ రెడ్డి, సర్పంచులు ఎస్.లింగారెడ్డి, ఎం.యాదగిరి, మాజీ సర్పంచ్ ఏ.సుబ్బారెడ్డి, ఇతర సీనియర్ నాయకులు హస్తం కండువా కప్పుకున్నారు. వారితో పాటు సికింద్రాబాద్, తుంగతుర్తి నియోజకవర్గాలకు చెందిన పలువురు కార్యకర్తలు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.

**'హస్తం' గూటికి నారాయణపేట జడ్పీ చైర్‌పర్సన్**

నారాయణపేట జడ్పీ చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్ .. తన అనుచరులతో పీసీసీ చీఫ్‌రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ లో పార్టీలో చేరారు. వారితో పాటు మక్తల్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు శివరాం రెడ్డి, నర్సింహులు, మునిస్వామి, బీజేపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు రహీం పటేల్, ఉపసర్పంచ్ కృష్ణయ్య గౌడ్, వైస్ ఎంపీపీ తిప్పన్న , నర్సింహారెడ్డి , రాఘవరెడ్డి, ఇతర నేతలు, పలువురు కార్యకర్తలకు రేవంత్‌రెడ్డి హస్తం కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.

**మల్లు రవి సమక్షంలో సొంత గూటికి నందీశ్వర్**

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు నందీశ్వర్ టీపీసీసీ చీఫ్‌రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డా.మల్లు రవి సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దారా భాస్కర్ , ఖాజా లు పాల్గొన్నారు.



# నిధులు మీ ఖజానాకు.. నీళ్లు ఫామ్‌హౌజ్‌లకు..

- నియామకాలు మీ ఇంట్లో వారికేనాయే..
- అభివృద్ధిపై చర్చించే దమ్ములేని కేటీఆర్..
- ఇంకా సెంటిమెంట్ పాలిటిక్స్ సిగ్గుచేటు..
- వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్‌షర్మిల ఫైర్

**విశాల భారతి, హైదరాబాద్ :** నిధులు, నీళ్లు, నియామకాల కోసం ప్రజలంతా ఏకమై సాగించిన ఉద్యమం సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే.. 'నిధులు మీ ఖజానాకే.. నీళ్లు మీ ఫామ్ హౌజ్ కే, నియామకాలు మీ ఇంట్లోనే దక్కాయి' అని బీఆర్ఎస్ పార్టీపై వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల మండిపడ్డారు .ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ...అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం లేక ఇంకా సెంటిమెంట్ ని కేటీఆర్ వాడుకుంటున్నారని విమర్శించారు . ఇంకా సెంటిమెంట్ రాజకీయాలు చేసి గద్దెనెక్కాలనుకోవడం మీ అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు . తండ్రి ,కొడుకులను మించిన తెలంగాణ ద్రోహులు ఇంకెవ్వరూ ఉండరన్నారు . రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నియంత పాలన చేస్తున్న తాలిబన్లను తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని విమర్శనాస్త్రాలు సంధించారు . నమ్మి రెండు దఫాలు అధికారమిస్తే రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్న వెన్నుపోటుదారులని ఘాటు విమర్శలు చేసారు . ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి, కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్న బందిపోట్లని బీఆర్ఎస్ పార్టీ అధినేతను ఉద్దేశించి ఆమె విమర్శలు చేసారు . రాష్ట్రాన్ని 4 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి దివాలా తీయించిన దొంగలని ఆరోపించారు . కోటి ఎకరాల మాగానికి సాగునీరని పనికి రాని ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్లు కాజేసిన దోపిడీదారులని , ఇంటికో ఉద్యోగం అని చెప్పి 10 ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేని మీరు నిరుద్యోగుల పాలిట వ్యతిరేక శక్తులలని అన్నారు . 3 ఎకరాల భూమి,ఇంటికి 10 లక్షలు అని చెప్పి దళితులను దగా చేసిన దళిత ద్రోహులుగ మిగిలిపోయారని అన్నారు.

# హస్తం.. అదిరిపోయే వ్యూహం

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ ఎన్నికలకు టైమ్ దగ్గరపడుతున్న కొద్దీ కాంగ్రెస్ వ్యూహాలకు పదునుపెడుతోంది. తుది జాబితా ప్రకటించాల్సి ఉన్నా.. ఇప్పటికే 100 స్థానాలు ఫైనల్ కావడంతో వారంతా ప్రచారంలో పరుగులు పెడుతున్నారు. ఇప్పుడు అభ్యర్థులకు బాసటగా కర్నాటక మంత్రుల్ని రంగంలోకి దించింది కాంగ్రెస్. మొత్తం 10మంది కర్నాటక మంత్రుల్ని తెలంగాణ ఎన్నికల్లో క్లస్టర్ ఇన్ చార్జ్ లుగా నియమించారు. ఆయా క్లస్టర్లలో పార్టీ గెలుపుకోసం వారు కృషి చేయాల్సి ఉంటుంది. ఇక 48 అసెంబ్లీ నియోజకవర్గాలకు పరిశీలకులను కూడా పార్టీ ఖరారు చేసింది.సహజంగా ఒకటీ రెండు స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో మండలాల వారీగా ఇన్ చార్జ్ లను నియమించడం, నియోజకవర్గానికి మంత్రులను పరిశీలకులుగా నియమించడం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. అసెంబ్లీ ఎన్నికలు కావడంతో తెలంగాణలో బీఆర్ఎస్ అభ్యర్థులు నేరుగా ప్రచార పర్వంలోకి దిగారు. స్థానికంగా ఉన్న నేతల్నే మండలాలకు ఇన్ చార్జ్ లు గా ప్రకటించారు. అక్కడక్కడ నియోజకవర్గాలకు కూడా పరిశీలకుల్ని ప్రతిపాదించినా.. మొత్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఈ వ్యూహం అమలు చేయడంలేదు. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే.. ఇటీవలే కర్నాటకలో ఆ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ఎన్నికలకోసం కర్నాటక డబ్బుని కాంగ్రెస్ ఇక్కడికి తీసుకొస్తుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ దశలో కర్నాటక బలగాన్ని తెలంగాణలో ఉపయోగించుకోవాలని చూస్తోంది కాంగ్రెస్. ఏకంగా 10మంది మంత్రుల్ని ఇక్కడ క్లస్టర్ ఇన్ చార్జ్ లుగా వేసింది. దినేష్ గుండూరావు, ప్రియాంక ఖర్గే వంటి కీలక నేతలు ఈ జాబితాలో ఉన్నారు.ఇక కర్నాటకతోపాటు తెలంగాణ నేతల్ని కూడా ఇక్కడ నియోజకవర్గాలకు పరిశీలకులుగా నియమించింది కాంగ్రెస్. నియోజకవర్గ పరిశీలకులు ఆయా ప్రాంతాల్లోనే మకాం వేసి స్థానిక పరిస్థితులను అంచనా వేస్తూ.. అభ్యర్థులకు తగిన విధంగా సాయపడాలి. ప్రచారంలో సహాయం చేయడమే కాకుండా.. చేరికల విషయాలను కూడా పర్యవేక్షిస్తుండాలి, ప్రత్యర్థి వ్యూహాలను చిత్తుచేసే పని ఈ పరిశీలకులదే. ప్రస్తుతం 48 నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులను ఖరారు చేసింది. వారంతా సోమవారం నుంచి రంగంలోకి దిగాలని ఆదేశించింది అధిష్ఠానం.

# ప్రజా సమస్యలపై పోరాటమే ప్రజాపంథా లక్ష్యం

- నిత్యం బిజెపి విధానాలకు అనుగుణంగా బలపరుస్తూ వస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
- సూర్యాపేట అసెంబ్లీ సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా అభ్యర్థిగా కొత్తపల్లి రేణుక పోటీ
- గోకినపల్లి వేంకటేశ్వరరావు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




**సూర్యాపేటవిశాలభారతి:** నిరుపేద ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాపంథా లక్ష్యమని, ఆ దిశగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి ప్రజా వ్యతిరేక విధానాలకు సీఎం కేసీఆర్ నిత్యం మద్దతుగా ఉంటూ అండగా నిలిచారని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలను,ప్రజల సమస్యలను విస్మరించారన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని,విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తిరిగి భారతదేశం తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి వారి ఖాతాలో 15 లక్షలు వేస్తానని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. మతాల మధ్య చిచ్చు పెడుతూ ఫాసిస్ట్ విధానం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 7500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నానని చెప్తున్న మంత్రి ఎక్కడ అభివృద్ధి చేశారో చూపాలని, అభివృద్ధి పై స్వేచ్ఛ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రోడ్లన్నీ గుంతల మయంగానే ఉన్నాయని, టిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటూ వేలకోట్ల సంపాదన లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాపంథా అభ్యర్థిని అయినా కొత్తపల్లి రేణుకను గెలిపిస్తే అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం సూర్యాపేట నియోజకవర్గ ప్రజాపంథా అసెంబ్లీ అభ్యర్థిగా కొత్తపల్లి రేణుకను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్షయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, ప్రగతిశీల ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, కోశాధికారి జయమ్మ,లక్ష్మమ్మ, నాగమ్మ, రమణ,గౌరమ్మ భవాని, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు న్యాయపరమైన తీర్పు రావాలి

**చంద్రబాబు అభిమానులు**

**నేరేడుచర్ల విశాల భారతి:** నిజం గెలచి చంద్రబాబుకు న్యాయపరమైన తీర్పు రావాలని చంద్రబాబు అభిమానులు కోరుకుంటూ ఎర్రవరం బాల ఉగ్ర లక్ష్మీనరసింహ స్వామి,ఆలయానికి బయలుదేరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని అక్రమ కేసుల్లో అరెస్టు అయి 53 రోజులపాటు జైలు జీవితం అనుభవించి మధ్యంతర బెయిల్ లో బయటికి వచ్చిన చంద్రబాబు నవంబర్ 8న సుప్రీంకోర్టులో తీర్పు రిజర్వులో ఉన్న స్కాష్ పిటిషన్ అనుకూలమైన తీర్పు రావాలని అన్నారు.కడిగిన ముత్యంల అవినీతి కేసుల్లో చంద్రబాబు బయటకు రావాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరింత ప్రజలకు ఉపయోగకరమైన సేవలు చంద్రబాబు అందించాలని కోరుతూ కోదాడ నియోజకవర్గంలోని ఎర్రవరం లో వెలసిన బాల ఉగ్ర నరసింహ ఆలయానికి వాహనాల్లో బయలుదేరి ఆ దేవున్ని పూజలు చేసి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పాల్వ రమేష్ ,సుంకర క్రాంతి కుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు,చెరుకుమల్లి కిషోర్,ఎర్ర సింగ్ నారాయణ, చెరుకూరి మాల్యాద్రి,యారవ సురేష్ సుంకర ప్రదీప్తి, చెరుకూరు తిరుపతమ్మ, నిమ్మగడ్డ పూర్ణ, పాల్వాయి అనిత,కుంకు ఆదిలక్ష్మి, సంగీత,కే. మాల్యాద్రి,కోవి,మంగమ్మ సుజాత,రావులపల్లి సుమ,సుబ్బమ్మ లక్ష్మి,కోటేశ్వరమ్మ,వెంగమ్మ,రమాదేవి రమణమ్మ, నాగేశ్వరావు,జయమ్మ పరిమళ,అల్లు నాగభూషణం,షేక్ అలి,నెలపట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కోహ్లీ పుట్టినరోజు వేడుకలు

**నేరేడుచర్ల విశాల భారతి :** సహృదయ వృద్ధాశ్రమంలో ఇండియన్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ పుట్టినరోజు వేడుకలను కోహ్లీ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని సహృదయ వృద్ధాశ్రమంలో విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోగోజు రవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్లో చేజింగ్ మాస్టర్ గా పేరు తెచ్చుకున్న విరాట్ కోహ్లీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశానికి మరిన్ని విజయాలు అందించాలని ఈ వరల్డ్ కప్ లో 49వ సెంచరీ చేసి సచిన్ రికార్డు సమం చేయడంతో పాటు 50వ సెంచరీ చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పాలని భారతదేశానికి మూడవ వరల్డ్ కప్ అందిస్తాడని తెలిపారు. పుట్టినరోజున సౌత్ ఆఫ్రికా తో జరుగుతున్న మ్యాచ్ లో 49వ సెంచరీ చేసేస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ ఇంతియాజ్,షాహిద్,సన్నీ,సాయినాని,యశ్వంత్,సతీష్,మల్లికార్జున్, మధు,హర్ష తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలి

**నల్లు సుధాకర్ రెడ్డి**
**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి**

**మహబూబాబాద్ విశాల భారతి:** విద్యార్థి, యువత త్యాగాలను మరచి ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైన బి.ఆర్.ఎస్ పార్టీని ఈ ఎన్నికలలో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. చిన్నగూడూరు మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మా కొలువులు మాకే అనే నినాదాన్ని మరిచి తమ కొలువులు కాపాడుకోవడానికి కేసీఆర్ కుటుంబం యువతకు ఉపాధి కల్పించకపోగా ఉద్యోగ నియామక పరీక్షలను నిర్వహించడంలో అవినీతి అవకతవకలతో యువత జీవితాలతో చలగాటం అడుతూ, అభివృద్ధి పేరిట దళిత గిరిజనుల భూములను బలవంతంగా లాక్కోవడం, ఉద్యోగుల న్యాయబద్ధమైన ఉద్యమాలపై ఉక్కు పాదాన్ని మోపడం, ఎన్నికల హామీలను తుంగలో తొక్కి తమ గారడి మాటలతో ప్రజలను మభ్యపెడుతూ మద్యాన్ని మంచినీళ్ళలా ప్రజలకు అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. ప్రజాస్వామిక హక్కులను నిరంకుశంగా అణచివేస్తూ అహంకార పూరితమైన దొరల పాలనకు ఆద్యం పోసిన కెసిఆర్ కుటుంబానికి ఎన్నికలలో తగ్గిన శాస్తి చేయడానికి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి దొంతు స్టాలిన్, రామడుగు బ్రహ్మం, పోలెపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరికలు

**పిండిప్రోలు నుంచి 50 కుటుంబాలు హస్తం గూటికి**

**తిరుమలాయపాలెం విశాల భారతి:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంనికి చెందిన వివిధ పార్టీల 50 కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్లోని పాలేరు నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని, పాలేరులో మీ శీనన్నను అధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు అంతా సహకరించాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో దూదిమెట్ల వెంకట్ , షేక్ యాకుబ్ అలీ, పంజా శ్రీను, నజీర్, జైలా, జానీ, పాషా, మైబూ, నాగుల్ మీరా, పండూ ఉన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు

**నూతనకల్ విశాల భారతి:** అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. నూతనకల్ గ్రామానికి చెందిన జూలూరి సతీష్ అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. ఈ విషయాన్ని తనతో పాటు నూతనకల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో (20002001)పదవతరగతి చదువుకున్న చిన్న నాటి మిత్రులు చలించిపోయారు. తమతోపాటు చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండాలని భావించారు. తనతో పాటు పదవ తరగతి చదువుకున్న మిత్రులందరూ విరాళాలు సేకరించి 45000 రూపాయలను సతీష్ కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేసారు. ఈ కార్యక్రమంలో సాగర్ రెడ్డి,వెంకట్రెడ్డి,సురేష్,ఆగమల్లు,శ్రీదర్,సంతోష్,చిరంజీవి తదితరుల పాల్గొన్నారు.



## యువత ముందుండి బీఎస్పీ పార్టీని గెలిపించాలి

**బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి**
**వట్టే జానయ్య యాదవ్**

**సూర్యాపేట విశాలభారతి:** నియంత పాలన నుంచి విముక్తి పొందాలంటే..యువత ముందుండి బీఎస్పీ పార్టీని గెలిపించాలని సూర్యాపేట బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గ యూత్ సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగ నియామకాలు లేక యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంటుంటే, ఉమ్మడి నల్లగొండ జిల్లాను జగదీష్ రెడ్డి కుటుంబం దోచుకుంటుందని అన్నారు.2014 ఎన్నికలకు ముందు జగదీశ్ రెడ్డి పరిస్థితి ఏ విధంగా ఉంది, ప్రస్తుతం ఏ విధంగా ఉందో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలని కోరారు.ఏమీ లేని స్థాయి నుంచి వచ్చిన మంత్రి జగదీష్ రెడ్డి కోటి 50 లక్షల రూపాయల కారులో తిరుగుతున్నాడని, అభివృద్ధి ముసుగులో కొన్ని వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు.నూతనంగా నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాల్లో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వకుండా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన వారికి ఒక ఉద్యోగానికి 5 లక్షల రూపాయలు చొప్పున అమ్ముకున్న ఘనత జగదీష్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అమ్ముకోవడం నిజం కాకపోతే సూర్యాపేట పట్టణంలోని నడిబొడ్డున చర్చకు రావాలని సవాల్ విసిరారు.

సొంత నియోజకవర్గం కానప్పటికీ జగదీష్ రెడ్డికి రెండు పర్యాయాలు ఓట్లు వేసి సూర్యాపేట ప్రజలు గెలిపిస్తే మన సంపద ను దోచుకొని ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించి ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

అనంతరం పండగ లింగయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీఎస్పీ పార్టీలో చేరారు

ఈ సమావేశంలో బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వట్టె రేణుక యాదవ్,కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్,గండూరి రాధిక రమేష్, ధరావత్ నీలాబాయి లింగ నాయక్, సర్పంచులు కేశ బోయిన మల్లయ్య యాదవ్, బోడపట్ల కవిత శ్రీను, ఎంపీటీసీ ఇందిర, నాయకులు చాంద్ పాషా, బాణాల విజయ్, సుంకరబోయిన రాజు, మీర్ అక్బర్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మట్టపల్లి ఉమా శ్రీనివాస్, బీఎస్పీ నాయకురాలు లలిత, కుంభం వెంకన్న,కుంభం నాగరాజు, మంద లింగరాజు, నెమ్మాది మల్సూర్, మోదాల విజయ్ కుమార్, బీసీ లింగయ్య, జటంగి మహేష్, బారి అశోక్, స్టాలిన్ తదితరులున్నారు.



## ప్రైవేట్ విద్యుత్తు కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడవిశాల భారతి**: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తున్నదని, సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు, చేతి వృత్తుల జీవితాల్లో వెలుగులు నిండాయని కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ప్రైవేట్ విద్యుత్ వర్క్ర్స్ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మద్దతుగా ప్రైవేట్ విద్యుత్ కార్మికులు రెండోసారి కోదాడ గడ్డపైన గులాబీ జెండా ఎగరేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషిచేశామన్నారు. అతి తక్కువ కాలంలో అని రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు కార్మికులను సైతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఆత్మ గౌరవాన్ని మరింత పెంచుతున్నామన్నారు. 2014కు ముందు కార్మికులు పని చేసేందుకు కూడా పని దొరికేది కాదని, ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని పంటలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెంది కార్మికులకు ఉపాధి దొరుకుతున్నదన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలు వింటే మళ్లీ పదేండ్లు వెనకకు పోయి కరువు విలయతాండవం చేస్తున్నదన్నారు. కార్మికులు, కర్షకులు ఇతర పార్టీలకు ఓటు వేయకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్కు ఓటు వేసి కోదాడ నియోజకవర్గంలో భారీ మెజార్టీని ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో కోదాడను పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. తద్వారా పదివేల మంది స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే సంకల్పంగా ముందుకు వెళ్తానన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా కార్మికులు ఇచ్చిన మద్దతు తన మీద బాధ్యత పెంచిదన్న ఎమ్మెల్యే, తనపై కార్మిక సోదరులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు టాలెంట్ టెస్టులులతో ఉపయోగం

- జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సదిశ జాతీయ స్థాయి గణిత ప్రతిభ పోటీలు
- పోటీ పరీక్షలలలో పాల్గొన్న 550 మంది విద్యార్థులు

**సూర్యాపేట విశాలభారతి :** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి ఎర్రంశెట్టి రాంబాబు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణిత ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ టాలెంట్ టెస్టుల వల్ల విద్యార్థుల్లో మేదోశక్తి పెంపొంది పై చదువులకు ఎంతో గానో ఉపయోగపడతాయి అన్నారు. సదిశ ఫౌండేషన్ సూర్యాపేట జోనల్ కోఆర్డినేటర్ దామల్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పోటీ పరీక్షల్లో 550 మంది విద్యార్థులు పాల్గొన్నారనీ తెలిపారు. ఈ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో సదిశ ఫౌండేషన్ విద్యను అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్లోక ఐఐటి అకాడమీ చైర్మన్ మారం వెంకట్ రెడ్డి, సదిశ ఫౌండేషన్ డైరెక్టర్ దామల్ల కోటేశ్వరరావు, టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు మైలారపువెంకన్న,గౌరవ అధ్యక్షులు తంగేళ్ళ జితేందర్ రెడ్డి,స్టేట్ కౌన్సిలర్స్ గుండా వెంకటేశ్వర్లు,ఎం అయోధ్య , ఆర్థిక కార్యదర్శి మంచాల శ్యామ్ , టిఎంఎఫ్ ప్రతినిధులు ఎం అశోక్ , ఎండి అంజాద్ ,వెంకన్న ,ఎల్లయ్య జి.రాణి మేడం, డి .ఇందిర , విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట విశాలభారతి :** సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని కుడకుడ గ్రామానికి చెందిన కంచగంట్ల సతీష్ రేణుక ల కుమారుడు రుతిన్ యాదవ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం నెమ్మికల్ లోని వందన ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకలకు బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదే విదంగా సూర్యాపేట మండలం పరిధిలోని ఇమాంపేట గ్రామానికి చెందిన కల్లేపల్లి రాంబాబు సునీత పిల్లల అంకిత వర్షిత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలు ఆదివారం సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకకు వట్టే జానయ్య యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధిక రమేష్, నాయకులు కోదాటి విజయ కుమార్ తదితరులున్నారు.



## గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణ



**తొర్రూర్ విశాల భారతి:** తెలంగాణ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బరిగల నారాయణను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒకేషనల్ సెక్రెటరీ రవిందర్,అసోసియేట్ ప్రెసిడెంట్ జి. రవి, వైస్ ప్రెసిడెంట్ ఏం. కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ కటారపు తిరుపతిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ప్రతి ప్రాథమిక సభ్యుని మనోభావాలకు అనుగుణంగా సంఘం పనిచేస్తుందని,అలాగే ఇంకా క్రమబద్ధీకరణ కాని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భూక్యా రాజు, రవీందర్, నరసయ్య, శివరామకృష్ణ, సునీత, సురేష్, అనిత, అరుణ వెంకయ్య, రవి, చెంచు రాజు, కొమ్మలు, రమేష్, ఐలయ్య, ప్రభాకర్, నవీన్ కుమార స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ్ పద్మావతికి ఘన స్వాగతం

- కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ ధరావత్ కైలా స్వామి నాయక్
- కాంగ్రెస్ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడవిశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి జరిగిందని కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదా నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ ధరావత్ కైలా స్వామి నాయక్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ గిరిజనులను మోసం చేసింది అన్నారు. కేవలం ఓట్ల కోసమే అధికార పార్టీ రాజకీయం చేస్తుంది తప్ప గిరిజనుల సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి గిరిజనుల కలలను సాకారం చేస్తుందన్నారు. కోదాడలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముందుగా దారి పొడవునా గిరిజనులు ఉత్తమ్ పద్మావతి కి ఘన స్వాగతం పలుకుతూ డీజే మోతలతో గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సైదా నాయక్, పీసీసీ కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, వంటిపులి వెంకటేష్, శంకర్ నాయక్, రామిశెట్టి హరిప్రసాద్, బిక్షం, వాళ్య నాయక్, రాజు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట బీఆర్ఎస్ కు బిగ్ షాక్

- సూర్యాపేట నియోజకవర్గం నుండి బీఎస్పీలో పలువురు ప్రముఖుల చేరికలు
- కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధిక రమేష్ చేరిక
- అదే విదంగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు, మండల నాయకులు




**సూర్యాపేటవిశాలభారతి :** సూర్యాపేట లో బీ ఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బహుజన వాదాన్ని బలపరచడం కోసం సూర్యాపేట పట్టణంలోని 45 వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్ లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి ఆదివారం బీఎస్పి పార్టీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 45 వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, 38వ వార్డు కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్ లతోపాటు వ్యాపారవేత్త బొమ్మగాని సైదులు గౌడ్, చివ్వెంల మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నెమ్మాది మల్సూర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బిఎస్పీలో చేరారు. అదే విధంగా బీజెపి ఉపాధ్యక్షులు కోదాటి విజయకుమార్ పార్టీకి రాజీనామా చేసి బిఎస్పీ లో చేరారు. రాయినిగూడెం మాజీ సర్పంచి ముత్యాల సైదులు, చివ్వెంల మాజీ ఎంపీపీ కుమారుడు ఇట్టిమల్ల స్టాలిన్, చింతల సురేష్, బిల్డర్ శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘం నాయకులు గంపల రవిచంద్ర, ఇట్టిమల్ల విక్రం, హేమంత్ తో పాటు పలువురు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిఎస్ పి పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడంతో పార్టీలో ఉండలేక బీఎస్పీ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజా బలం లేని వారికి పదవులు అంటగడుతూ ప్రజా బలం ఉన్న మాకు అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనులు అందరూ కూడా ఏకమై జానన్నకు మద్దతు తెలపాలని కోరారు. ఒక మహిళను జడ్పిటిసి ఇబ్బందులు పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం లేని చోట ఉండలేకనే బీఎస్పి పార్టీలో చేరుతున్నారు తెలిపారు.గండూరి రాధిక రమేష్ మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారికి గౌరవ ఇవ్వకుండా అగౌరవ పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ పేరు చెప్పుకునే మంత్రి జగదీష్ రెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం చెయ్యి విరిగితే ఇప్పటివరకు కూడా మరమ్మతులు చేపట్టలేదని విమర్శించారు.

పార్టీ కోసం పని చేసిన తనను కాదని ఇతరులకు కౌన్సిలర్ టికెట్ ఇచ్చాడని, నా ఓటమి కోసం గడప గడప తిరిగిన జగదీష్ రెడ్డిని ఎవరు నమ్మలేదని,నా వెంటే జనం ఉన్నారని అన్నారు. జగదీష్ రెడ్డి నియంత పాలన తట్టుకోలేక ప్రజలు సూర్యాపేట నుంచి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారితో కలిసి ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఎస్పీ పార్టీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ మంత్రి జగదీశ్ రెడ్డి ప్రలోభాలకు గురి చేసిన, భయభ్రాంతులకు గురి చేస్తున్న లెక్కచేయకుండా బహుజనవాదం బలోపేతం చేయడానికి కౌన్సిలర్లు బీఎస్పీ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.

జగదీష్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన కోసం పోరాటం చేసిన వారికి కాకుండా ఇతరులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిల్లో ప్రశ్నించినందుకుగాను పలువురు టికెట్ ఇవ్వకుండా అణగదొక్కటే ప్రయత్నం చేశాడని అన్నారు.జగదీష్ రెడ్డి మొదటిసారి పోటీ చేసినప్పుడు కనీసం ఖర్చులకు లేకపోతే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఆర్థిక సాయం అందజేసి గెలిపించుకున్న సంఘటన మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారుఇంటిగ్రేటెడ్ మార్కెట్ ద్వారా వ్యాపారస్తులకు ఎలాంటి లాభం లేదని, లాభం ఉందని ఏ ఒక్క వ్యాపారి చెప్పినా నేను రాజకీయాలకు దూరంగా ఉంటానని నీ శపథం చేశారు.సూర్యాపేట ప్రజలు చైతన్యవంతులని జగదీష్ రెడ్డి, పప్పులు ఉడకపోవని ఇకనుంచి తరిమి పంపాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కోట్ల రూపాయలు తన వెంట ఉంటే కోట్ల మంది బహుజనులు నా వెంట ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వట్టే రేణుక యాదవ్, 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగ నాయక్, సర్పంచులు కేశబోయిన మల్లయ్య, బోడబట్ల కవిత శ్రీను, ఎంపీటీసీ ఇందిర, నాయకులు చాంద్ పాషా, మీర్ అక్బర్, ఆవుల అంజయ్య, బెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.




# బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా టైలర్స్

**టైలర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న వట్టే జానయ్య యాదవ్**

**సూర్యాపేటవిశాలభారతి :** సూర్యాపేట పట్టణంలోని జీ ఎస్వి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నిర్వహించిన టైలర్స్ అసోసియేషన్ సంఘం సభ్యులు బీ ఎస్పి పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం శ్రీకాంత్ చారి ప్రాణ త్యాగం చేస్తే శ్రీకాంత్ చారి తల్లి శంకరమ్మ కు మాత్రం పది సంవత్సరాల కాలంలో ఒక్క పదవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తానని చెప్పి ఉద్యోగాలు ఇవ్వకుండా 2000 పింఛన్ ఇస్తున్నాము ఇంటికి పెద్ద కొడుకు అని చెప్పుకుంటున్నారని అన్నారు. ఉద్యోగం వస్తే 2 వేల రూపాయల పింఛన్ అవసరం లేదని అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి అక్రమ సంపాదనతో కోట్లకు పడగలెత్తుతుంటే, సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు మాత్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.తెలంగాణ సంపాదనను దోచుకొని ఈ పాలకులు సామాన్య ప్రజలపై భారం మోపి తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. ఓట్లేసి గెలిపించారని గౌరవం కూడా లేకుండా నమస్కారం పెడితే ప్రతి నమస్కారం పెట్టని అహంకార మంత్రికి వచ్చే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.సూర్యాపేట నియోజకవర్గ ప్రజలందరూ ఏనుగు గుర్తుకు ఓటేసి బహుజన వాదాన్ని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రాధిక రమేష్, వ్యాపారవేత్త బొమ్మ గాని సైదులు గౌడ్, ఎంపిటిసి ఇందిర, నాయకులు బానాల విజయ్, శ్రావణపల్లి లలిత, కుంభం నాగరాజు, బానోత్ కళ్యాణి, కుంభం నాగరాజు తదితరులున్నారు. టైలర్స్ అసోసియేషన్ నాయకులు అంతటి రమేష్, పందిరి జానయ్య, ముషం శ్రీధర్, ఎస్కే దస్తగిరి, బోల్ల శ్రీధర్, నరేష్, సోమేశ్వర్, మల్లయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మంచి ఆహారానికి మించిన ఔషధం లేదు

**ప్రకృతి వనం ప్రసాద్**

**కోదాడ విశాల భారతి:** ఆహారమే ఔషధం వంటిల్లే వైద్యశాలగా మారినప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుంటుందని ప్రకృతి వనం ప్రసాద్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కిట్స్ కళాశాల ఆవరణలో విజయీభవ, స్వర్ణ భారతి ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఆరోగ్యం అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రకృతి వనం ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరి జీవితం హడావుడిగా మారిందని ఒత్తిడితో కూడిన జీవన విధానం ఎక్కువగా ఉంటుందన్నారు. ఆరోగ్యం బాగుండాలంటే ఆహార అలవాట్లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్లు, ఉద్యోగల కోసమే కాకుండా ప్రకృతిపై జరుగుతున్న మార్పుల పట్ల దృష్టి సారించాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, విజయిబావ ట్రస్ట్ అధ్యక్షులు చారుగాండ్ల ప్రవీణ, రాజశేఖర్, విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకులుచారుగాండ్ల రాజశేఖర్, స్వరా భారతి ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, సభ్యులు రవి, పైడిమర్రి రామారావు, నాయని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేస్ బాల్ లో రాణించి జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలి

- రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో సూర్యాపేట జిల్లా జట్టు ప్రాతినిధ్యం
- కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్



**కోదాడ విశాల భారతి:** అరుదైన క్రీడ బేస్ బాల్ లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి ఉన్నత పాఠశాలలో బేస్ బాల్ సూర్యాపేట జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేస్బాల్ జిల్లా స్థాయి మెన్ ఉమెన్ జట్ల ఎంపికలో క్రీడను ప్రారంభించి ఆయన మాట్లాడారు. బేస్బాల్ క్రీడలో రాణించి జిల్లాకు పేరు తేవాలని కోరారు. బేస్ బాల్ సూర్యాపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, జిల్లా ప్రదాన కార్యదర్శి ఉస్మాన్లు మాట్లాడుతూ ఎంపికైన జట్లు ఈనెల 10 నుండి 12 వరకు నిర్మల్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ పోటీలో జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దిఖ్, చందా శ్రీనివాస్ రావు, పిన్ని మధు, కార్యదర్శి ఖాజమియ , తుమ్మల సురేష్, జయంత్ , జానకి రాములు, అంకీ రెడ్డి, జబ్బార్ , వ్యాయామ ఉపాధ్యాయులు కొండలు చంప్లా నాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్దే బిజెపి లక్ష్యం

**తొర్రూర్ విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి తనయుడు వెంకట్ రెడ్డి, కూతురు బద్దం సృజనా రెడ్డి అన్నారు. తన తండ్రి గెలుపు కోసం కృషి చేయాలని. తొర్రూరు పట్టణంలో 1,2,3,4, వార్డులలో బిజెపి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి, రిజిస్ట్రేషన్ కార్యాలయం, మినీ ట్యాంక్ బండ్, మినీ స్టేడియం, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఎర్రబెల్లి విఫలమయ్యారని అన్నారు, నియోజకవర్గ ప్రజలుస్థానికేతరుల పరిపాలనలో అసంతృప్తితో రగిలిపోతున్నారన్నారు. స్థానికుడైన బిజెపి అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రాగానే నియోజకవర్గ అభివృద్ధి కోసంప్రధాని మోడీ చే నిధులు మంజూరు చేస్తారని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ఎస్సీ మోర్చా మహబూబాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య, బైండ్ల రాజేష్, జలగం రవి, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, పప్పు శెట్టి సంతోష్, విజయ్ కుమార్, నూకల నవీన్, శివ సాయి, శ్రీనాథ్, గంధం రాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ్ పద్మావతిని అధిక మెజార్టీతో గెలిపించండి

**మునగాల విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీలు ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు బారీ ఎత్తున చేపట్టారు. ఆదివారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విలాసకవి రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంకి రావడం ఖాయం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లు తప్పకుండ అమలు జరుగుతాయాన్నారు. బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే గతంలో ఇందిరమ్మ పేదలకు పంపిణి చేసిన 190 సర్వేలో భూములు మళ్ళీ ఆక్రమించి డ్రై పోర్ట్ నిర్మాణం చేస్తారని పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాల నుండి ప్రజలకు ఎటువంటి న్యాయం జరగలేదని కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదలకు నేస్తం అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు విలాసకవి రమేష్ రాజు, పోలంపల్లి వెంకటేశ్వర్లు పోలంపల్లి వీరేందర్ వీరయ్య, విశ్వనాథం, సోషల్ మీడియా ఆర్గనైజర్ గోపి, రాములు, దావీద్, అర్జున్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నడిగూడెం విశాలభారతి:** మండల కేంద్రానికి చెందిన చిలుకురు శ్రీనివాస చారి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ బొళ్ల నర్సిరెడ్డి అద్వర్యంలో ఆదివారం వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్, నాయకులు గడ్డం మల్లేష్ యాదవ్, బాణాల నాగరాజు, ఏలుగురీ నాగరాజు, పల్లపు శ్రీను, గుండు లింగరాజు గుండు విజయరామరావు, మల్లికార్జున్,కత్తి విజయ్,కాసాని శివకృష్ణ, కాసాని భిక్షం,ఎలక నారాయణ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర

- పోషించిన కడవెండి బిడ్డ నల్ల నరసింహులు
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్

**దేవరప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం కడవెండి లో తెలంగాణ సాయుధ పోరాట కాలంలో పోరాటమే జీవితంగా బ్రతికి ప్రజా ఉద్యమాన్ని నడిపిన వీర యోధుడు నల్లా నరసింహులు అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ అన్నారు. నల్ల నరసింహులు వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని కడవెండి గ్రామంలో ఆయన ఉద్యమ స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నల్లా నరసింహులు స్ఫూర్తిని మండల, గ్రామ నాయకులతో కలిసి స్మరించుకున్నారు. అణచివేతకు వ్యతిరేకంగా ప్రతిఘటనా నినాదంగా నిలిచిన ధీశాలి నల్లా నర్సింహులు అని పేర్కొన్నారు.ఆయన అందించిన స్ఫూర్తి చాలా గొప్పదనిజీవితాంతం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడి, ప్రజల గుండెల్లో మహోన్నత నాయకుడిగా శాశ్వత స్థానాన్ని నల్లా నరసింహులు సంపాదించారని అన్నారు.నిజాం రాజు పాలకుడిగా తన ఆధ్వర్యంలో రజాకార్లు, సర్దేశాయిలు, జమీందార్లు, జాగీర్దార్లు, మక్తేదార్లు, దేశ్ ముఖ్లు ముఖ్లు, సర్దేశముఖ్లు అంతా కలసి లక్షలాది తెలంగాణ ప్రజలపై దశాబ్దాలుగా కొనసాగించిన రాక్షస, పైశాచిక ,దాడికి వ్యతిరేకంగా అణచివేత, హత్యాకాండ, అత్యాచారాలకు ప్రతిఘటనగా అప్పటిదాకా బాంచన్ నీ కాల్మొక్తా అని బ్రతిమిలాడిన పేద రైతాంగ జనం ఎదురుతిరిగిందని కారంపొడిని, గుత్పలను, చివరికి బందూకులను పట్టి జరిపిన ప్రపంచ ప్రసిద్ధి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరో వీరులు నేలకొరిగారని తెలిపారు.అందులో సింహగర్జన చేసిన పోరు బిడ్డ పేద పద్మశాలి యువకిశోరం కడివెండి గడ్డ నల్ల నరసింహులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్ల నర్సింహులు కూతురు అరుణ, గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెత్లీనారెడ్డి లీనారెడ్డి, ఎంపీటీసి దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్, మండల కోఆప్షన్ సభ్యులు యండి మజార్ పాషా, ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాశబోయిన మల్లేష్, నాయకులు పడుమటింటి కొమురయ్య, దొడ్డి బిక్షం, దరగాని రాములు జెరిపోతుల ప్రభాకర్, పెద్ది వెంకన్న, సులుగూరి మహేష్, కత్తుల సుధాకర్, గుమ్మడవెల్లి సోమేష్, దరగాని రాములు, దారగాని కృష్ణ, నల్ల వీరస్వామి, భాషిపాక అశోక్, భాషిపాక కుమార్, ఉడుత రాజు కుమార్, దాసగాని కృష్ణ నల్ల వీరస్వామి, విజయ్ పార్టీ నాయకులు గ్రామస్థులు, ఉద్యమకారులు,తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ని గెలిపిస్తాయి

- మల్లన్న గెలుపు మన మండలానికి మలుపు
- ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

**నడిగూడెం విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ ను గెలిపిస్తాయని మండల పరిషత్ అధ్యక్షురాలు యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. ఆదివారం మండలంలోనితెల్లబల్లి గ్రామంలో బొల్లం మల్లయ్య యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ వివిధ ప్రార్ధన మందిరాలలో ప్రార్ధనలు జరిపి గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు తెలియజేస్తూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి మహిళకు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం సిలిండర్ ధర 400 రూపాయలకు 16 వేల రూపాయల వరకు రైతుబంధు లాంటి అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆ పథకాలన్నీ ఇంటింటికి చేరాలంటే బొల్లం మల్లయ్య యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి , ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, సమన్వయ కమిటీ సభ్యులు దేవబత్తిని సురేష్ ప్రసాద్ ,కాసాని వెంకటేశ్వర్లు, దేవ బత్తిని వెంకట నరసయ్య, మారుతి ఉపేందర్, యాతాకుల వీరస్వామి , పోలంపల్లి వెంకటేశ్వర్లు, ఫిరోజ్ గోవింద్, బడేటి శీను, నలమాద నారాయణరావు, నాగేశ్వరరావు ,లాల్ మహమ్మద్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**భువనగిరి విశాల భారతి:** భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన డిసిసి సెక్రెటరీ చిన్నం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో సుమారుగా 200మందితో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాండు, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, ఓం ప్రకాష్, మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, జెక్క రాఘవేందర్ రెడ్డి, రాకెల శ్రీనివాస్, కేశవపత్నం రమేష్, బొక్క కొండల్ రెడ్డి, చిన్నం పాండు, కంకల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily


# ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపడం ఖాయం

- యశస్విని రెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి ఢోకా లేదు
- దయాకర్ రావు జిమ్మిక్కులు నా దగ్గర పని చేయవు
- ఎర్రబెల్లి మాస్ ఇమేజ్ కు ఈ ఎలక్షన్ తో ఎండ్ కార్డు
- ఇంటింటికి తిరుగుతూ 6 గ్యారెంటీల గురించి చెప్పండి
- కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి విశాల భారతి:** ఈ ఎన్నికల్లో ఓడగొట్టి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేయడంలో ఎర్రబెల్లి దయాకర్ రావు దిట్ట అని, అయితే ఆయన జిమ్మిక్కులు తన దగ్గర పని చేయవని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ తో కలిసి ఝాన్సీరెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై ఝాన్సీరెడ్డి ఫైర్ అయ్యారు. 15 ఏళ్లు పాలకుర్తి ఎమ్మెల్యేగా పని చేసిన దయాకర్ రావు ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. అభివృద్ధి పేరుతో వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తాము డబ్బు కోసం రాజకీయాల్లో కి రాలేదని.. ప్రజలకు సేవ చేయడానికే వచ్చామని ఆమె అన్నారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే పాలకుర్తిని అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

**నా కోడలి చేతిలో ఎర్రబెల్లికి ఓటమి తప్పదు**

ఎర్రబెల్లి దయాకర్ రావు విషయంలో నెంబర్ గేమ్ పక్కాగా పనిచేస్తోందని ఝాన్సీరెడ్డి అన్నారు. 1983లో దయాకర్ రావు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారని, 2023లో కూడా ఆయన ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. అలాగే 26 ఏళ్ల ప్రాయంలో దయాకర్ రావు మొదటిసారి రాజకీయాల్లోకి వచ్చారని, ఇప్పుడు అదే 26 ఏళ్ల తన కోడలు యశస్వినిరెడ్డి చేతిలో ఓడిపోయి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోబోతున్నారని ఎర్రబెల్లిపై సెటైర్లు వేశారు. నవంబర్ 30 జరిగే ఎలక్షన్స్ లో యశస్వినిరెడ్డి చేతిలో ఎర్రబెల్లి ఘోర పరాజయం మూటగట్టుకోపోతున్నారని అన్నారు. దయాకర్ రావు ముఖంలో ఆ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఎర్రబెల్లి మాస్ ఇమేజ్ కు ఈ ఎలక్షన్ తో ఎండ్ కార్డు పడుతుందని అన్నారు.

**యశస్వినిరెడ్డి అభ్యర్థిత్వానికి ఎలాంటి ఢోకా లేదు**

పాలకుర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి యశస్వినిరెడ్డికి ఎలాంటి ఆటంకాలు లేవని ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు. ఓటమి భయంతో ఎర్రబెల్లి దయాకర్ రావు లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల నేపథ్యంలో ఎర్రబెల్లి మైండ్ గేమ్ మొదలుపెట్టారని, ఆయన ఉచ్చులో పడొద్దని కార్యకర్తలు, ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ నాయకులు చేసే ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తి నుంచి యశస్విని రెడ్డి పోటీ చేయడం ఖాయమని, ఆమె చేతిలో ఎర్రబెల్లి ఓడిపోవడం పక్కా అని ఆమె అన్నారు.

**గ్రామాల్లో తిరగండి.. 6 గ్యారెంటీల గురించి చెప్పండి**

గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలని ఆరు గ్యారెంటీల గురించి చెప్పాలని ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనుల గురించి, అలాగే అధికారంలోకి వస్తే చేసే పనులు గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. కొత్తగా పార్టీలోకి వచ్చినవాళ్లకు సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం పని చేయాలని కోరారు. పోల్ మేనేజ్ మెంట్ లో దయాకర్ రావు పీహెచ్ డీ చేశారని, ఆయన ఎత్తులకు పైఎత్తులు వేస్తూ గ్రామాల్లో గడపగగప తిరగాలని సూచించారు. ఈ 25 రోజులు కష్టపడితే పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమని అన్నారు. తనను, యశస్వనిరెడ్డిని ఓ అక్కలా, ఓ చెల్లిలా భావించి కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ 25 రోజులు కష్టపడితే పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమని అన్నారు.

**ఈ 15 ఏళ్లు పాలకుర్తి ప్రజలను ఎర్రబెల్లి దోచుకుండు.. పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్**

ఈ 15 ఏళ్ల పాటు పాలకుర్తి ప్రజలను ఎర్రబెల్లి దయాకర్ రావు దోచుకున్నారని కాంగ్రెస్ నేత, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. ఆదివారం పాలకుర్తిలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఝాన్సీరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎర్రబెల్లిలో మొదటిసారి ఓటమి భయం కనిపిస్తోందని అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి దయాకర్ రావు రకరకాల జిమ్మిక్కులు చేస్తారని అన్నారు. అవేమీ పని చేయకపోతే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఓట్లు కొనుగోలు చేస్తారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, నియోజకవర్గంలోని పలు మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# బొల్లం మల్లయ్య యాదవ్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్**

**మునగాల విశాల భారతి:** మునగాల మండల కేంద్రం, విజయరాఘవపురం గ్రామాలో ఆదివారం కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. విజయ రాఘవపురం గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతు సంక్షేమానికి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో రెండవసారి బొల్లం మల్లయ్య యాదవ్ గెలవడం ఖాయమని అన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యం, బిఆర్ఎస్ పార్టీ విజయ రాఘవపురం గ్రామ శాఖ అధ్యక్షులు గోదేశి కోటయ్య, గ్రామ సర్పంచ్ రేబల్లె యశోద రమేష్, ఉపసర్పంచ్ గుండు లింగారావు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం**

**జఫర్ గడ్ విశాల భారతి :** జఫర్గడ్ మండలంలోని ఓబులాపూర్,ముగ్దుంతండ గ్రామానికి చెందిన కాంగ్రెస్, నాయకులు జఫర్గడ్ పిఏసిఎస్ చైర్మన్ పిఏసిఎస్ ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల కర్ణాకర్ రావు ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో ఓబులా పూర్ ముగ్దుంతండ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ గార్లపాటి నీరజ రెడ్డి, వాంకుడోత్ పెద్ద శంకర్, అల్గోజు అనిల్,మొగుల గానీ కుమార్,బానోత్ దేవా,డాక్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉచ్చులో పడి దుక్కిటెద్దు మృతి



**వాజేడు విశాలభారతి :** వాజేడు మండల కేంద్రంలోని ధర్మారం అడవి ప్రాంతంలో దుప్పులకు అమర్చిన ఉచ్చులో దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన ధర్మారం అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. బాధితుడు రాంపురం గ్రామానికి చెందిన తోట భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం మేతకు వెళ్లిన రెండు ఎద్దులు రాకపోవడంతో ఆదివారం ఉదయాన్నే వెతకడానికి వెళ్లగా ధర్మవరం అటవీ ప్రాంతంలో వేటగాళ్లు దుప్పులకు అమర్చిన ఉచ్చులో రెండు దుక్కిటేద్దులు చిక్కుకొని ఉండగా గమనించిన తోట భాస్కర్ ఉచ్చులో చిక్కుకున్న ఎద్దులను ఉచ్చులను తొలగించగా అప్పటికే ఒక ఎద్దు మృతి చెందిగా మరొక్కటి ప్రాణాపాయంతో బయటపడింది. సుమారూ ఒక్క ఎద్దు విలువ 50 వేలకు పైగా ఉంటుందని ఎద్దు మృతి చెందడంతో అసలు పేదరికంలో ఉన్నరైతు రెక్కడితెనే డొక్కాడని పరిస్థితుల్లో ఇలా జరగడంపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వేటగాళ్లను దొరకబట్టి తగిన బుద్ధి చేయాలని అలాగే తనను ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు.



# బిఆర్ఎస్ ను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే చిరుమర్తి
- అభివృద్ధిని చూసి ఓటేయండి
- బిఆర్ ఎస్ పార్టీ దే అధికారం

**చిట్యాల విశాలభారతి:** బిఆర్ ఎస్ పార్టీ ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని నకిరేకల్ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. చిట్యాల మండలం ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి ప్రజలతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చూసి ప్రజలు ఓటు వేయాలని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం నీ మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రసాధనలో ఎమ్మెల్యే పదవిని కూడా లెక్క చేయకుండా పోరాడిన చరిత్ర నాది అన్నారు.కార్యకర్తలే బలం ప్రజలే నా బలగమని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయని తెలిపారు. మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం కెసిఆర్ ని బిఆర్ ఎస్ ఓ పార్టీని మరోసారి ఆశీర్వదించాలన్నారు. మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీల కుట్రలను, చిల్లర చేష్టలను తిప్పికొట్టాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో అన్ని వర్గాల ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఇస్తున్నామన్నారు. ప్రతిపక్షాలకు సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, అడ్డగోలుగా మాట్లాడుతున్నాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సర్పంచులు బోయపల్లి వాణి శ్రీనివాస్, ఆరూరి లాలమ్మ స్వామి, మర్రి జలంధర్ రెడ్డి, కక్కిరేని బొందయ్య, ఎంపీటీసీలు ముద్దసాని నీతా రమణారెడ్డి, అంజమ్మ స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, కల్లూరి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రుద్రారపు బిక్షపతి, నాయకులు ఉప్పల్ రెడ్డి, జనగాం నర్సింహా, యకరి నరేందర్, తుమ్మల నాగరాజు రెడ్డి, నమ్ముల అనిల్, గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, జమండ్ల శ్రీనివాస్ రెడ్డి, పందిరి రమేష్, సిలివేరు శేఖర్, వినయ్, వలిగొండ రామచంద్రం, వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరికలు

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి మండలం హనుమపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వార్డు మెంబర్లు మోర లింగా రెడ్డి, జిట్టా మంగమ్మ సత్యనారాయణ, బియర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు సీత నరహరి, పన్నాల చంద్రశేఖర్, పన్నాల కొండల్ రెడ్డి, మహేష్ లతో పాటు 50 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మేటి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో పాల్గొన్న కుంభం కుటుంబ సభ్యులు

**భువనగిరి విశాల భారతి:** బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ అనిల్ కుమార్ రెడ్డి సతీమణి కిరణ్ జ్యోతి, కుమారుడు శ్రీరాం రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మొదటగా గ్రామంలోని ప్రముఖ దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.



# బసవేశ్వర ప్రాజెక్టు దగ్గర డాన్సులు చేయండి

**నారాయణఖేడ్ విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం లో బసవేశ్వర ప్రాజెక్టు అనేది ఉత్త ముచ్చట నేనని ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకసారి అల్లుడు హరీష్ రావు ఒకసారి శంకుస్థాపన చేసి ఇప్పటివరకు చట్ట మట్టి కూడా తీయలేదని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర స్పోక్ పర్సన్ గిరిజ శెట్కార్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐసిసిస్ఇంచార్జ్ అబ్జర్వర్ సిడి మయప్పన్ తో కలిసి మాట్లాడారు. పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని అబద్ధాలు చెబుతుందని ఎటువంటి అభివృద్ధి చేయకపోవడంతో ప్రస్తుతం తండాలలో, గ్రామాల్లో టిఆర్ఎస్ లీడర్లని, ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని ప్రజలు వెళ్లకూడదని ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకావాలన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నామినేషన్ వేసే ముందు ప్రజలకు ఏం చేశాడో శ్వేతపత్రం విడుదల నామినేషన్ వేయాలన్నారు. అనంతరం ఇన్చార్జి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నటువంటి గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చెప్తే అదే చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, యువ నాయకులు సాగర్ శెట్కార్, మూడ శ్రీనివాస్. కొండల్ రెడ్డి సాయిలు తాహెర్.కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# మేమున్నాం నిర్భయంగా ఓటేయండి

**సీఐ బ్రహ్మ మురారి ,ఎస్ఐ సిహెచ్ నరేష్**

**నూతనకల్ విశాలభారతి:** నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తుంగతుర్తి సీఐ బ్రహ్మం మురారి ,స్థానిక ఎస్సై సిహెచ్ నరేష్ కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. అనంతరం సిఐ బ్రహ్మ మురారి ,ఎస్సై సిహెచ్ నరేష్ మాట్లాడుతూ మేమున్న నిర్భయంగా, స్వేచ్ఛగా ఎన్నికల్లో ప్రజలందరూ పాల్గొని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఎన్నికల నియమావళి పట్ల, ఎన్నికల్లో ప్రజల పాత్ర పట్ల ప్రజలకు, పౌరులకు అవగాహన కల్పించడం కోసం పోలీసు కవాతు నిర్వహిస్తున్నాం అన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించినా, ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మద్దిరాల ఎస్సై ,తుంగతుర్తి ఎస్ఐ, కేంద్ర బలగాల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన గొర్లపల్లి సురేష్



**మంచిర్యాల విశాలభారతి:** విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన గొర్లపల్లి సురేష్.చదువుకున్న యువత చట్టసభల్లో ఉండాలి నేనుపోరాటంచేస్తున్నాను.నన్ను గెలిపించండి అబివృద్ధి చెయ్యకపోతే కాల్చిచంపండిఅంటున్నాను.

దివాకర్ రావును మళ్ళీ గెలిపిస్తే. మంచిర్యాలను మళ్ళీ ముంచేస్తాడు.ప్రేమ్ సాగర్ రావు ని గెలిపిస్తే మంచిర్యాలనుసర్వనాశనం చేస్తాడు. అదే నన్ను గెలిపిస్తే అబివృద్ధి చేస్తాను. నమ్మండి నమ్మి ఓటు వెయ్యండి.



# కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

మంచిర్యాల విశాల భారతి: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిసిసి కార్నర్ లో బీఆర్ ఎస్,బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన దాదాపు 700 మంది నాయకులు, కార్యకర్తలు, వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వారు మాట్లాడుతూ. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని. ప్రజలందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

నారాయణ్ ఖేడ్ విశాలభారతి:నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లను ఆదివారం ఐఏఎస్ ఆఫీసర్ కే విజయ్ కృష్ణ వేలన్, స్థానిక డిఎస్పి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఖేడ్ పట్టణంలోని ఆర్డిఓ ఆఫీస్ ను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు.ఆయన వెంట డిప్యూటీ తహసిల్దార్ అనుదీప్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# 317 జీవోతో.ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం

- జీవో వల్ల ఉపాధ్యాయురాలు ఆత్మహత్య
- ఏలేటి అన్నపూర్ణమ్మ

**బాల్కొండ విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా భీమ్‌గల్ మండలంలోని పురానిపేట్, బాబాపూర్ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే,బాల్కొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు గ్రామాల ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో గంజాయి సరఫరాకి కేర్ ఆఫ్ అడ్రస్ గా భీమ్‌గల్ మండలాన్ని బిఆర్ఎస్ నాయకులు మార్చారని మండిపడ్డారు. 317 జీవో ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియను సరిగ్గా చేపట్టని ఈ అసమర్ధ బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల బాబాపూర్ గ్రామానికి చెందిన అమాయకురాలైన ఉపాధ్యాయురాలు సరస్వతి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. సరస్వతి హత్యకు కారణం ఈ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తీవ్ర విమర్శలు చేశారు.నియోజకవర్గంలో చేసిన ప్రతీ పనిలో మంత్రి ప్రశాంత్ రెడ్డి 30% కమీషన్ తీసుకున్నాడని విమర్శించారు. గల్ఫ్ బాధితుల కోసం ఎన్నారై పాలసీని గెలవగానే తీసుకొస్తామన్నారు. బిఆర్ఎస్ నాయకులు భీమ్‌గల్ బస్ డిపోను పూర్తి స్థాయిలో ప్రారంభిస్తాంమని చెప్పి కేవలం ఎన్నికల కోసం నామా మాత్రంగానే ప్రారంభించారని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ఈ గంజాయి,అవినీతి అక్రమాలు అంతమవ్వాలంటే బిజెపి పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసిన వారిని ప్రజలు నమ్మేస్థితిలో లేరని విమర్శించారు. బాల్కొండలో బిజెపిని గెలిపిస్తే ప్రజల శ్రేయస్సు కొరకు అర్హులైన అందరికి ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు,ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.బాల్కొండలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని ప్రజలను కోరారు.అనంతరం భీమ్‌గల్ మండల కేంద్రంలో నూతనంగా బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బిజెపి నాయకులు,కార్యకర్తలు బాల్కొండలో బిజెపి గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, మండల అధ్యక్షులు ములిగే మహిపాల్,పట్టణ అధ్యక్షులు యోగేశ్వర్ నర్సయ్య, హకీమ్ భాయ్,పార్థసారధి,గంగాధర్ గౌడ్,కృష్ణ, మధు,కిసాన్ మోర్చా అధ్యక్షులు గంగాధర్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరం

**ఆర్మూర్ విశాల భారతి:** నందిపేట్ మండలంలోని కుద్వాన్ పూర్ గ్రామంలో శైలజా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి మహిళల నుంచి మంచి స్పందన లభించిందని ఆసుపత్రి ఎండీ కైఫ్ తెలిపారు. వైద్య శిబిరంలో మహిళలకు ఉచితంగా రక్త పరీక్షలతోపాటు, బిపి, కల్పోస్కోపి స్కానింగ్ తీయడం జరిగిందన్నారు.గర్భిణీ సమయంలో మహిళలు తీసుకునే ఆహారం, ఆరోగ్య సమస్యలు రాకుండా పరిశుభ్రతపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మహిళలకు వైద్యురాలు శైలజా వెల్లడించారు. తమ గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు గ్రామ ముస్లిం కమిటీ ఆసుపత్రి యాజమాన్యాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శైలజా హాస్పిటల్ వైద్యులు మహమూద్ గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు జావేద్, మౌలానా ఫిరోజ్ సహబ్, వైద్య సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

- నాతరీ స్వామికి సమూచిత స్థానం కల్పిస్తాం
- రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల బెల్లంపల్లి: నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడిన, నాతరి స్వామి ఇంటికి వచ్చిన ఏఐసీసీ పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మోహన్ జోషి మాజీ ఎమ్మెల్సీ, మరియు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ కన్నాల హైవే లోని నాతరి స్వామి నివాసానికి వచ్చి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని, మీరు చాలా కష్టపడి పని చేశారని మీ పనికి తప్పకుండా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది మీకు, తగిన గుర్తింపు ఉంటుందని, నేను ఎఐసిసి నుండి వచ్చాను తప్పకుండా ప్రభుత్వం ఏర్పాటు చేశాక మీకు తగిన గుర్తింపు మీకు తగిన హోదా ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోంగల మల్లేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు గేల్లి జయరాం యాదవ్ , సిలువేరు సత్యనారాయణ ,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఫ్జల్ బాయ్, మాజీ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్, మాజీ ఎంపీపీ సుధమల్ల వెంకట్ గారు, తాండూర్ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ధరణి సత్యనారాయణ, మునిమంద రమేష్ సీనియర్ నాయకులు వేమనపల్లి సంతోష్, కన్నేపల్లి నర్సింగ్ రావు, పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీకి చెప్పల గణేష్ రాజీనామా

**బాల్కొండ విశాలభారతి:** నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జ్ చెప్పల గణేష్ తన పదవికి,పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెప్పల గణేష్ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన తనకు పార్టీలో గౌరవం లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు.మహనీయుల ఆశయాలను బీఎస్పీ పార్టీ మాత్రమే ముందుకు తీసుకెళ్తుందని ఆశించి పార్టీలో చేరానని కానీ అది కూడా మిగితా పార్టీల మాదిరిగానే ఉందని చెప్పారు. గుర్తింపు ఉన్న నాకు కాకుండా ఇతర వ్యక్తులకు టికెట్ ఇచ్చి తనకు అన్యాయం చేసిందని తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణ తర్వలోనే ప్రకటిస్తానని అన్నారు.



# కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

- మోడీ సిలిండర్ ధర పెంచుతూ పోతాడు, కేసీఆర్ 400కే మీకిస్తాడ
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి.।

**బాల్కొండ విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలన్నీ మాయమశ్చీంద్ర మాటలనేనని అవి విని మోసపోవద్దని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ,కొత్తపల్లి,వాడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ లంగ మాటలేనని, దానికి నిదర్శనం కర్ణాటకలో మోసపోయిన ప్రజలనేని ఆయన అభివర్ణించారు.కర్ణాటకలో గెలిస్తే ఏడు గంటల కరెంటును పది గంటలకు పెంచుతామని హామీ ఇచ్చి,ఉన్న ఏడు గంటల్లో ఐదు గంటలు కూడా సరిగ్గా ఇవ్వడం లేదని అన్నారు.పొద్దున,రాత్రి కరెంటు ఇస్తూ మళ్లీ పాతరోజులను కాంగ్రెస్ పార్టీ గుర్తు చేస్తున్నదని ధ్వజమెత్తారు.తెలంగాణ రాకముందు పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అప్పుడెందుకు ఈ పథకాలన్నీ అమలు చేయలేకపోయాయని ప్రశ్నించారు. దేశంలో మరో నాలుగు



రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అక్కడ తెలంగాణలో లాగా ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణలక్ష్మీ,రైతుకు పంట పెట్టుబడికి రైతుబంధు,దురదృష్టావశాత్తు రైతు మరణిస్తే రైతుబీమా లాంటి పథకాలు లేవన్నారు. ప్రధాని మోడీ గ్యాస్ ధరను పన్నెండు వందలకు పెంచాడని,ఇంకా గట్టిగాపెంచుతాడని,ఎంత పెంచినా సీఎం కేసీఆర్ మాత్రం నాలుగు వందలకే సిలిండర్ ఇప్పించి మిగిలిన భారాన్ని భరిస్తాడనిఅన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా మానవీయ కోణంలో కేసీఆర్ బీమా పథకాన్ని ప్రవేశ పెట్టనున్నారని,భూమి లేని వారింట్లో కూడా కుటుంబ పెద్ద మరణిస్తే బీమా కింద ఐదు లక్షల రూపాయలిచ్చి ఆకుటుంబాన్ని ఆదుకుంటారన్నారు.మళ్లీ మన ప్రభుత్వం రాగానే రేషన్ కార్డుపై సన్నబియ్యం అందిస్తామని,ఎన్నికలకు కాగానే 3 వేలకు పెంచి ప్రతీ ఏడాది ఐదు వందల చొప్పున పెంచుతూ ఐదు వేల పింఛన్ అందిస్తారని వివరించారు. రైతుబంధును వెంటనే పన్నెండు వేల రూపాయాలకు పెంచి క్రమంగా ఐదేండ్లలో పదహారు వేలకు పెంచి ఇస్తారని అన్నారు.కొత్త బీడీ పీఎఫ్ వచ్చిన వారికి కూడా బీడి పింఛన్ కోసం సీఎం కేసీఆర్ కు విన్నవిస్తే ఒప్పుకున్నారని తెలిపారు. కొత్తపల్లి,చింతలూరు మీదుగా డబుల్ రోడ్డు వేయించానని,వాగుల్లో చెక్ డ్యాంలు నిర్మించానని మంత్రి గుర్తు చేశారు. పచ్చలనడ్కుడలో మాట్లాడుతూ చెరువుల్లో నీళ్లు లేక పంటలు పండడం లేదని గ్రామస్తుల బాధపడితే సైకిల్ మోటర్‌పై వెళ్లి చెరువులను,పంట పొలాలను పరిశీలించానని గుర్తు చేశారు.పరిష్కారం కోసం చింతలూరు దగ్గర వాగులో చెక్‌డ్యాం నిర్మించి గేటు ఏర్పాటు చేసి వాగులో వరద పచ్చల నడ్కుడ చెరువులోకి వచ్చేలా చేశానన్నారు.దీంతో చెరువులోకి ఇప్పిటికీ నీళ్లు వస్తూ నీటితో కళకళలాడుతున్నదన్నారు.బాల్కొండ నియోజకవర్గంలో ఒక్క ఎకరం కూడా సాగునీరు లేక ఎండిపోకూడదన్న లక్ష్యంతో పనిచేస్తున్నానని అన్నారు. ప్యాకేజీ 21తో ఎస్సారెస్పీకి దూరంగా ఉన్న వేల్పూర్ లోని పలు గ్రామాలు,భీమ్‌గల్ మండలం,మోర్తాడ్,కమ్మర్‌పల్లి గ్రామాలకు సాగునీటి ఇబ్బందులు తీరిపోతాయన్నారు. మనం చేసిన పనులతో పది తరాలు బతికి బాగుపడాలనేదే తన తపన అని స్పష్టం చేశారు.పెట్రోల్,డీజీల్,గ్యాస్ ధరలు పెంచి అన్ని నిత్యావసరాల ధరలు పెరిగేందుకు బీజేపీ కారణమైందని విమర్శించారు. గరీబులకు మేలు చేయని ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని దుయ్యబట్టారు. వాడి,కొత్తపల్లి గ్రామానికి కలిపి సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు మాటిచ్చారు. డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.




# కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదు

- జైపాల్ యాదవ్ ను 30వేల మెజారిటీతో గెలిపించాలి
- అభ్యర్థులు దొరక్క కొనుగోలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ
- ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

**అమనగల్లు విశాలభారతి:** తెలంగాణ కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని,ముచ్చటగా మూడవసారి తెలంగాణాలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.100సీట్లు గెలవడం పక్కా అని ఐటీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కు మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరైనారు.ఆయనకు నియోజకవర్గ ప్రజలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు.. సుమారుగా 15వేల మంది హాజరైనారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 24గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అని, ఒక్క కేసిఆర్ ను ఢీకొట్టెందుకు ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది వస్తున్నారని వారిని తరిమికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు అభ్యర్థులు లేక ఇతర పార్టీల నుండి తీసుకుంటున్నారని, కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి డబ్బుల సంచులతో తిరుగుతున్నాడని,ఓటర్లు డబ్బులు తీసుకోని ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తిలో బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ను 30వేల మెజారిటీతో గెలిపించాలన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, బీజేపీ అభ్యర్థి కల్వకుర్తిలో ఉన్నాడా అని ప్రశ్నించాడు. గట్టిప్పల పల్లి, వెల్జాల్, రఘుపతి పేటలను నూతన మండలాలుగా ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. అనంతరం అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో 5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు,మరో సారి ఆశీర్వాదించి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి,రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,జడ్పీటీసీలు అనురాధ, దశరథ్ నాయక్, విజిత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఏడ్మా సత్యం,ఏఎంసీ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ గౌడ్,వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ఎంపీపీ నిర్మల, రాష్ట్ర సర్పంచుల సంఘము అధ్యక్షులు ఎల్ఎన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు అనంతరెడ్డి, ఆనంద్, ఆమనగల్ మండల మున్సిపాలిటీ అధ్యక్షులు అర్జున్ రావు, పత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో కొనసాగుతున్న చేరికల పర్వం

**మంచిర్యాల విశాల భారతి:** జిల్లాలోని మూడునియోజకవర్గాలలో దినదినం హస్తం బలపడుతుండగా కారు ఖాళీ అవుతున్న పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. ఇప్పటికే కారు మొత్తం ఖాళీ అయిపోయింది ఈ పర్వం ఇప్పుడు ఊపందుకొని బెల్లంపల్లి చెన్నూరులో కూడా జోరందుకుంది బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకా తనయుడు వివేక్ వెంకటస్వామి మంద మర్రికి విచ్చేయడంతో మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ఇంటి వద్ద తండోపతండాలుగా వివిధ గ్రామాల నుండి జనాలు తరలివచ్చి హస్తం గూటిలో చేరారు ప్రధానంగా చెన్నూర్ నియోజకవర్గం లో గెలిపించిన కార్యకర్తలను గౌరవించలేని తనం స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం పట్నానికి పరిమితం అవడం సుడిగాలి ప్రజలను తప్ప ప్రజల్లో కలిసి ఉండక అభివృద్ధి పేరుతో పట్టణం వద్ద ఉన్న రోడ్లమీద కరెంటు స్తంభాలకు లైట్లు వెలిగించి చాలా అభివృద్ధి చేసినట్టు భ్రమలు కల్పించడం దళిత బంధు తన బంధువులకే ఇచ్చుకోవడం పార్టీలో మొదటి నుండి పనిచేసిన వాళ్లను చిన్నచూపు చూడడం ఒకటి కాదు రెండు కాదు అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ వేదికల మీద కర్రు కాల్చి వాత పెడతారు చెప్పిన మాటలు ఇప్పుడు ప్రజలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలోను ఇదే పరిస్థితిని టిఆర్ఎస్ అభ్యర్థులు ఎదుర్కొంటున్నారు. నిన్నటిదాకా వేచి చూచిన కింది స్థాయి కార్యకర్తలు అంతా జట్టు కట్టి కాంగ్రెస్లో కలుస్తున్నారు బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట నెన్నెలా తాండూర్ రోజుకు ఒక మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు మందమర్రి లో జరిగిన కార్యక్రమంలో గడ్డం వివేక్ వెంకటస్వామి నల్లాల ఓదెలు నాయకత్వంలోనూ అన్ని మండలాలకు చెందిన క్రింది స్థాయి నాయకులందరూ కాంగ్రెస్ కండువా కప్పుకొని చెన్నూరు నియోజకవర్గంలో సైతం అదే పరిస్థితిని కొనసాగిస్తున్నారు ఎక్కడికక్కడ జిల్లాలో కాంగ్రెస్కు పరిస్థితి మెరుగవుతుండగా కారుకు మాత్రం ప్రజా వ్యతిరేకత తప్పడం లేదు ఈ వరవడి చివరి వరకు ఉంటుందా ప్రచారం తర్వాత ఏమైనా మారుతుందా అనే ప్రశ్న సర్వత్ర వ్యక్తమవుతున్నది ఈనెల 7న చెన్నూరు నియోజకవర్గ ప్రచారంలో భాగంగా మందమర్రిలో బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తుండని ప్రచారం కొనసాగుతుంది ముఖ్యమంత్రి పర్యటన అనంతరం పరిస్థితులు ఏమైనా మెరుగవుతాయో ఏమోనని కారు పార్టీ నాయకుల్లో గుబులు మొదలైంది.



# జీవన్ రెడ్డిని గెలిపించాలి

**మీకు అండదండగా ఉంటాం**

**ఆర్మూర్ విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డిని గెలిపించాలని జీవన్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి ఆర్మూర్ మండలంలోని పత్తేపుర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ సందర్భంగా రజిత రెడ్డి మాట్లాడుతూ జీవన్ రెడ్డి గతంలో ఆర్మూర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడు, ఇక్కడి ప్రాంతానికి ఫతేపూర్ లిఫ్ట్ ను మంజూరు చేయించడం వలన ఇక్కడి రైతాంగానికి సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఖేడ్ లో బిఎస్పీదే విజయం

**అభ్యర్థి అల్లావుద్దీన్ పటేల్..**

**నారాయణఖేడ్ విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్పీ ఘనవిజయం సాధిస్తుందని ఆ పార్టీ అభ్యర్థి అల్లావుద్దీన్ పటేల్ అన్నారు. ఆదివారం నారాయణ ఖేడ్ పట్టణంలోని బీఎస్పీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. బహుజనులకు రాజ్యాధికారం కోసమే బిఎస్పి స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మైనారిటీ వర్గానికి చెందిన నాకు అవకాశం కల్పించాడన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నాకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని నారాయణఖేడ్లో బీఎస్పీ జెండా ఎగురవేస్తానన్నారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్

**కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ విశాలభారతి:** నియోజకవర్గం వేల్పూర్ మండలం కుకునూర్,కోమన్ పల్లి, వెంకటాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గృహ విద్యుత్ అవసరాలకు ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి అవినీతి ధన దాహంతో ప్రజలను పట్టిపీడిస్తున్నారన్నారు . కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బాల్కొండ నియోజకవర్గంలో బానిస సంకెళ్ల నుండి విముక్తి లభిస్తుందని అన్నారు. మంత్రికి బాల్కొండ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని,మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15వేల రూపాయలు అందిస్తామని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు అందిస్తామని తెలిపారు. వృద్ధు లకు వికలాంగులకు మహిళలకు పింఛను 4వేల రూపాయలు అందిస్తామని, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అందిస్తామని ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామ ని,వందల కోట్ల రూపాయల అవినీతి మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రభుత్వం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని బాల్కొండ ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
7
సోమవారం,
06.11. 2023
హైదరాబాద్

# కాంగ్రెస్ లో విద్యార్థి ఉద్యమకారుడు వేముల గోపినాథ్ చేరిక

**రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిక**



**శాలిగౌరారం,విశాలభారతి:** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు,సామజిక కార్యకర్త వేముల గోపినాథ్ శుక్రవారం టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఉస్మానియా, కాకతీయ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు పెద్ద ఎత్తున చేరారు. విద్యార్థులంతా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపునకు కృషి చేయాలని రేవంత్ రెడ్డి కోరారు .తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన విద్యార్థులు కాంగ్రెస్ లో చేరడం మంచి పరిణామం అని ,పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

**గోపీనాథ్ రాజకీయ ప్రస్థానం**

ఉమ్మడి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల వాసి వేముల గోపీనాథ్.. 2009 మలిదశ తెలంగాణ ఉద్యమంలో తుంగతుర్తి, నకిరేకల్, సూర్యాపేట, నల్లగొండ ప్రాంతాల్లో పాదయాత్ర, బస్సు యాత్ర, రాస్తారోకోలు, సకల జనుల సమ్మె, ,పేదోళ్లకైనా ఉన్నోళ్లకైనా ఒకే బడి ఒకే చదువు నినాదంతో పల్లె బాట కార్యక్రమంతో పాటు అనేక పోరాట కార్యక్రమాలలో పాల్గొన్నారు.. ప్రత్యేక తెలంగాణ కోసం అసెంబ్లీ ముట్టడి, రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని ఎన్నోసార్లు అరెస్ట్ అయ్యాడు. మిలియన్ మార్చ్ కార్యక్రమంలో తనదైన పాత్ర పోషించాడు. ఈ ప్రాంతం నుండి విద్యార్థులను, యువకులను తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేశాడు. 2009 నుంచి 2014 వరకు తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన గోపీనాథ్, తెలంగాణ రాష్టం ఏర్పాటు తర్వాత తెలంగాణలో విద్యార్థి, ప్రజా సమస్యలపై పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు..కరోనా సమయంలో పేదవారికి తమ వంతు సహాయంగా ముందు ఉండేవారు..అదే తరహాలో సామాజిక ఉద్యమంలో భాగస్వామ్యం అవుతూ వస్తున్నారు.. తెలంగాణ విద్యార్థి వేదికలో కార్యకర్త నుండి నకిరేకల్ డివిజన్ అధ్యక్షులుగా ,ప్రధానకార్యదర్శి గా నల్గొండ జిల్లా, కోశాధికారిగా, అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా 10 సంవత్సరాలు ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ఈ తరహాలోనే ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్లేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# సుధీర్‌రెడ్డికి జన నీరాజనం

- హస్తినాపురం డివిజన్‌లో జోరుగా ప్రచారం
- కారు గుర్తుకు ఓటేస్తామని కాలనీ సంఘాల తీర్మానం
- బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని భరోసా

**ఎల్బీనగర్, విశాల భారతి :** ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే , అభ్యర్థి సుధీర్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయనకు నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా మంగళహారతులు, గజమాలలతో జన నీరాజనం పడుతున్నారు. ఆదివారం హస్తినపురం డివిజన్ పరిధిలోని నల్ల పోచమ్మ దేవాలయంలో సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి నగర్, భూపేష్ గుప్తా నగర్, ఆదర్శనగర్ నగర్, వాంబే కాలనీ, నందనవనం, ఇంద్రసేనారెడ్డి నగర్, దేవి నగర్ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ పాదయాత్ర చేశారు. కొన్నిచోట్ల కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీవాసులు,వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఉదయ్ రెడ్డి,శివారెడ్డి, అనిత డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో భారీ చేరికలు

**బెల్లంపల్లి విశాలభారతి:** నియోజకవర్గం పట్టణ లోని పద్మశాలి భవన్ లో కాంగ్రెస్ పార్టీలో గడ్డం వినోద్ ,గడ్డం వివేక్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్ బిజెపి నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు వారితోపాటు పలు మోర్చా కమిటీలు, ప్రజలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు గడ్డం వినోద్, వివేక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కేసీఆర్ యొక్క తప్పుడు మాటల గురించి తప్పుడు హామీల గురించి వివరిస్తూ కేసీఆర్ అయన కుటుంబం గురించి ఆలోచిస్తాడని ప్రజల గురించి ఆలోచించడని వివేక్ అన్నారు వేల కోట్ల రూపాయలు కాలేశ్వరం తుమ్మిడి హెట్టి లో కుంభకోణం జరిగిందని ఆరోపించారు.రాహుల్ గాంధీ చెప్పినారు కెసిఆర్ కేసీఆర్ కాదని అది కల్వకుంట్ల కమిషన్ రావ్ అని ఆయన చెప్పినారు. తెలంగాణ ప్రజలకు లక్ష కోట్ల అప్పును తెచ్చి పెట్టారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా ఎట్లా ఓట్లు కొనాలని మళ్లీ ఆ డబ్బును ఎట్ల సంపాదించాలని ఈ బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని అవినీతిలో కూరుకుపోయిన ఈ ముఖ్యమంత్రికి ఒక్కసారి గుణపాఠం చెప్పాలని ప్రజలందరూ ఆలోచించాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను కచ్చితంగా నెరవేరుస్తుందని ఆయన అన్నారు . బెల్లంపల్లి నియోజకవర్గంలో గడ్డం వినోద్ ని అధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు, గడ్డం వినోద్ మాట్లాడుతూ ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధితో పనిచేస్తామని మరి మా తమ్ముడు వివేక్ మాకు అండగా మంచిర్యాల చెన్నూరు బెల్లంపల్లిలో అధిక మెజారిటీతో గెలిచి చిత్తశుద్ధితో జిల్లాని అభివృద్ధి చేస్తామని మరి ఏమున్నా లోకల్ అని నా బిడ్డ మీద ప్రమాణం చేశాను ఇక్కడ ఇల్లు కట్టుకొని ఇక్కడే ఉండి అభివృద్ధి చేసి చూపిస్తానని మాట ఇస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ
# కార్డులతో ఇంటింటా ప్రచారం

- పెరుకపల్లిలో ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు
- ముత్యాల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం

**సైదాపూర్ విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా యువ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లె గ్రామాల్లో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశవేణి రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ కార్డులతో ఇంటింటా ప్రచార నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాల మల్లేష్ యాదవ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారము నిర్వహించారు. 6గ్యారంటీ కార్డులను ఓటర్లకు అందజేస్తూ వాటిని వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసము, చేయూత పథకాలను వివరించారు. బిఆర్ఎస్ పార్టీ హామీలను, మోసాలను నమ్మవద్దని మల్లేష్ యాదవ్ వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి,పేద బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేసిందన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల కొమురయ్య,నాయకులు చిమ్మని మల్లేష్, రాములు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ‘నేను పార్టీ మారను’

**బీజేపీలోనే కొనసాగుతా**
**క్లారిటీ ఇచ్చిన వైస్ ప్రెసిడెంట్ డీకే అరుణ**



**విశాల భారతి, హైదరాబాద్:**
తాను పార్టీ మారుతున్నట్లు కొన్ని వార్త పత్రికలు, మీడియా చానళ్లు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నాయని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మండిపడ్డారు. ఆదివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ .. తన ఊపిరి ఉన్నంత వరకు బిజెపిలోనే కొనసాగుతానని ఆమె క్లారిటీ ఇచ్చారు . బీజేపీ నుంచి వలసలు ప్రోత్సహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్ని ప్రసార మాధ్యమాలకు బాధ్యతలు అప్పగించినట్లు అనుమానం వ్యక్తం చేశారు . తన నియోజకవర్గంలో బీజేపీ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తాను ప్రచారంలో పాల్గొంటున్న విషయం కొన్ని పత్రికలు, ఛానళ్లకు కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. ఈ విషయం పై మరోసారి మీడియా తమ ఇష్టానుసారంగా ప్రచారాలు చేస్తే న్యాయ విచారణకు సిద్దంగా ఉండాలని ఆమె హెచ్చరించారు.

# చేయూత పేరుతో ‘చేయి’ స్తరు..

- వేలం పాటల్లా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఉచిత హామీలు
- బీజేపీ నేత, ఎంపీ లక్ష్మణ్



**విశాల భారతి, హైదరాబాద్:**
రాష్ట్రంలోని ప్రజలకు చేయూత పేరుతో కాంగ్రెస్ వస్తోందని, చివరకు ప్రజలకు హ్యాండిస్తారని, ప్రజలు వారి నుంచి జాగ్రత్తగా ఉండాలని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. సోమాజిగూడలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేలం పాట మాదిరిగా ఉచిత హామీలు ప్రకటిస్తున్నాయని ఆయన విమర్శలు చేశారు. కర్ణాటక లో సంక్షేమ పథకాల అమలులో ఆంక్షలు మొదలుపెట్టారని ఆయన పేర్కొన్నారు. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వమే మేలు అనే అభిప్రాయానికి ప్రజలు వచ్చేశారని తెలిపారు. ఉచిత హామీలతో మోసపోయామని కర్ణాటక ప్రజలు గుర్తించారని, అక్కడ రెండు గంటల నాణ్యమైన కరెంట్ కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని లక్ష్మణ్ వెల్లడించారు. రైతులకు ఎప్పుడు కరెంట్ వస్తుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. కరెంట్ చార్జీలు అమాంతం పెంచేశారని, రూ.వెయ్యి వచ్చే బిల్లు ఇప్పుడు రూ.మూడు వేలకు పెంచారని ఆయన విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ మాట మార్చిందని లక్ష్మణ్ విరుచుకుపడ్డారు. కర్ణాటక లో 65 ఏండ్లు దాటిన వారికే వృధ్యాప్య పింఛన్లు ఇస్తున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా జనసేన.. ఎన్డీఏలో భాగస్వామి అని, ఆ పార్టీలో పొత్తు ఖరారైనట్లు లక్ష్మణ్ స్పష్టంచేశారు. రెండు రాష్ట్రాల్లో జనసేనతో కలిసి ఎన్నికలకు వెళ్తామని ఆయన వెల్లడించారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను
# పరిశీలించిన ఏసీపీ జీవన్ రెడ్డి



**సైదాపూర్ విశాల భారతి:** మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గురువారం హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి పరిశీలించారు. వెన్నంపల్లి సైదాపూర్ దుద్దనపల్లి ఆకునూరు ఘనపూర్ బొమ్మకల్ రాయికల్ అమ్మనగుర్తి గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఏసీపీ సందర్శించి స్థానిక ప్రజా ప్రతినిధులు, ఓటర్లను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో వచ్చే నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రహదారి గుండా సాగించే ప్రతి వాహనాన్ని, అనుమానిత వ్యక్తులను తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50,000 కంటే ఎక్కువ డబ్బులు తరలిస్తే సీజ్ చేయాలని సూచించారు. ఏసీపీ వెంట ఎస్సై జన్ను ఆరోగ్యం పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# జగద్గురువు బ్రహ్మర్షి పితామహ పత్రాజి జన్మదిన వేడుకలు

**ఆర్మూర్ విశాల భారతి:** జగద్గురు బ్రహ్మర్షి పితామహ పత్రాలు జన్మదిన వేడుకలను నవంబర్ 11 జన్మదినాన్ని నిర్వహించడ జరగుతుంది అందులో భాగంగానే నవంబర్ ఒక్కటి నుండి 11వరకు పత్రజి జన్మదిన సంబరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం అంకాపూర్ గ్రామంలో కొనింటి శేఖర్ రెడ్డి పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది ధ్యానులకు అన్నదానం చేశారు ధ్యానం వల్ల ఆనందం ఐశ్వర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.ఎస్.ఎస్.ఎం సాయి కృష్ణారెడ్డి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నల్ల గంగారెడ్డి డాక్టర్ నీలిమ గీతాంజలి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య రమేష్ చిన్నయ్య నారాయణ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీల అసైన్డ్ భూములకు పట్టా

- ఎమ్మార్పీస్ సభ లో మంత్రి హరీష్ రావు
- హైదరాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణం

**హైదరాబాద్,విశాలభారతి:** ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ సీఎం కెసిఆర్ మొదట మద్దతు తెలిపారని మంత్రి హరీష్ తెలిపారు. హైదరాబాద్ లో mrps ఏర్పాటు చేసిన సమావేశంకుఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణపై ఏకగ్రీవ తీర్మానం చేసి ఢిల్లీకి పంపైన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. మరో వైపు బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వర్గీకరణ కోసం రెండో సారి కూడా కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపామని వివరించారు.. సీఎం కేసీఆర్ స్వయంగా ప్రధాని మోడీ చేతికి అసెంబ్లీ తీర్మానం కాపీని అందజేశారు. కానీ మోడీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేసిందని ఏద్దేవా చేశారు.రాష్ట్ర శాసన సభ పంపిన తీర్మానంపై పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయడానికి మోడీ ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏంటో తెలియదని, ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకురావాలని బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో కేంద్రప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారని గుర్తు చేశారు. ఎస్సీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ గారు 33 జిల్లాలకు ఒక ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి దళిత విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు తీసుకొచ్చారు స్పష్టం చేశారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఎస్సీ గురుకులాలు,50 ఎస్సీ మహిళా డిగ్రీ కాలేజలను ఏర్పాటు చేసి విద్యాను అందించామన్నారు. మళ్ళీ అధికారు లోకి రాగానే ఎస్సీలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలు అందిస్తాం,మేనిఫెస్టోలో పేర్కొన్నరు.ఇక భవిష్యత్తు లో రోజుల్లో హైదరాబాదులో మాదిగల కోసం ఆత్మగౌరవ భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ కాబట్టి ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఉద్యమాన్ని గౌరవిస్తుందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో డైట్ , శానిటైజేషన్ విభాగాల్లో ఎస్సీ రిజర్వేషన్ అమలు,ఇరిగేషన్ కాంట్రాక్టుల్లో కూడా రిజర్వేషన్ ఇచ్చిన పార్టీ బీ ఆర్ ఎస్ అన్నారు.



# బిఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ చైర్మన్ రాజీనామా

- నా రాజకీయ గురువు ఎంపీ వెంకట్ రెడ్డి - మున్సిపల్ చైర్మన్
- ఎంపీ వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

**చిట్యాల విశాలభారతి:**పదవులు ముఖ్యం కాదు నైతిక విలువలే ముఖ్యమని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ పై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి ఎంపీ వెంకటరెడ్డి మరియు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని నైతిక విలువలు ఎంతో ముఖ్యమని నా రాజకీయ గురువు ఎంపీ వెంకటరెడ్డి పై ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు నన్ను ఎంతో బాధ కలిగించాయని అందుకే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం కృషిచేసి గెలిపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనేటి కృష్ణ, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, పెద్ద కాపర్తి ఉప సర్పంచ్ నూతి సత్య శ్రీ వెంకటేశం, జిట్టా చంద్రకాంత్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, జిట్ట శేఖర్, జిట్టా రమేష్, సాగర్ల గోవర్ధన్, చిట్యాల మండలానికి చెందిన 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎంపీ వెంకట్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు నర్రా మోహన్ రెడ్డి, నీలకంఠ నరేష్, జంపాల వెంకన్న, ఎద్దులపూడి కృష్ణ, ఏర్పుల పరమేష్, జిట్ట బిక్షం, జిట్ట చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచారంలో మంగళ హారతులతో ప్రభుత్వ విప్ గాంధీకి అపూర్వ స్వాగతం పలికిన మహిళలు
- మంచి పనులెన్నో చేసాం. ఆశీర్వదించండి
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం కాలనీ వాసులు
- రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయ .
- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి విశాల భారతి** : శేరిలింగంపల్లి లో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీ గెలుపు ఖాయమని మాజీ కార్పొరేటర్ సాయి బాబ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో మాజీ కార్పొరేటర్ సాయి బాబా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఎమ్మెల్యే గాంధీతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని తెలపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ఈ విజయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉంది అని , సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంది అని, రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యం అని,బీఆర్ఎస్ పార్టీ హైట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' కోసం జవాన్, బాహుబలి యాక్షన్ కొరియోగ్రాఫర్ కెచా






మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో ట్రెండ్ అవుతోంది. ప్రభాస్, మోహన్ లాల్, శివ రాజ్ కుమార్ వంటి భారీ తారాగణంతో కన్నప్ప తెరకెక్కుతోంది. అలాంటి కన్నప్ప కోసం అంతర్జాతీయ యాక్షన్ కొరియోగ్రాఫర్ రంగంలోకి దిగారు. బాహుబలి, జవాన్, పొన్నియిన్ సెల్వన్ వంటి భారీ ప్రాజెక్టులకు కెచా ఫైట్స్ కంపోజ్ చేశారు. ఆయన కంపోజ్ చేసిన పోరాట సన్నివేశాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కన్నప్ప కోసం ఆయన కంపోజ్ చేయబోయే సీక్వెన్సులు ప్రేక్షకుల్ని సీటు అంచున కూర్చోబెట్టేస్తాయి. మంచు విష్ణు ఈ కన్నప్ప సినిమాను అంతర్జాతీయ స్థాయిలో మలుచుతున్నారు. ప్రాచీన యుద్ధాలను మళ్లీ తెరపైకి తీసుకురానున్నారు. నాడు వాడిన ఆయుదాలు, నాడు జరిగిన పోరాటలు, హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో కన్నప్పను భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ప్రేక్షకులను థ్రిల్ చేసే పోరాట సన్నివేశాలెన్నో ఈ చిత్రంలో ఉన్నాయి. వాటిని కెచా అద్భుతంగా కంపోజ్ చేస్తారు. ఆయన రాకతో కన్నప్ప మరోస్థాయికి వెళ్లింది. కన్నప్ప సినిమాను చూసిన ప్రేక్షకులకు కచ్చితంగా కొత్త అనుభూతి కలుగుతుంది అంటూ కన్నప్ప టీం తెలిపింది.

థాయ్ లాండ్, హాంకాంగ్ వంటి దేశాల నుంచి 80 మంది ఫైటర్లను కూడా కన్నప్ప సెట్స్ మీదకు తీసుకువచ్చారు. వారందరితో కెచా కంపోజ్ చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు మాస్టర్ పీస్‌లా ఉండబోతున్నాయి. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేయనున్నాయి.

# సమంత రీచార్జ్ కి కారణాలు ఇవే!

ఇటీవల కాలంలో సమంత మానసిక..ఆరోగ్య సమస్యలకు గురైన సంగతి తెలిసిందే. నాగచైతన్యతో విడాకుల సమయంలో మానసికంగా ఎంతగా కృంగిపోయిందో ఇన్ స్టా వేదికగా చెప్పకొచ్చింది. ఆ జ్ఞాపకాలు..బాధని మర్చిపోయేందుకు ఆధ్యాత్మిక యాత్రని చెపట్టి కొంత వరకూ ఉపశమనం పొందింది. ఇదే సమయంలో ఖాళీ లేకుండా సినిమాలు కూడా చేసింది. పనిలో పడితే జ్ఞాపకాల నుంచి బయట పడొచ్చు అన్న కారణంతో ఆ రకంగానూ సామ్ తానేంటో నిరూపించింది.చివరకి ఎలాగూ మానసిక సమస్యల నుంచి బయట పడింది? అనుకుంటే ఆ వెంటనే మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడింది. ఆ సమయంలో తానెంతో? బాధకు గురైందో చెప్పకొచ్చింది. దీంతో సామ్ కొన్నాళ్ల పాటు విరామం అవసరం అని భావంచి సినిమాలకు దూరంగా అమెరికా వెళ్లిపోయింది. ఏడాది పాటు నో మూవీ పాలసీని ప్రకటించింది. ప్రస్తుతం అమెరికాలో ఉంటూ అప్పడప్పడు సినిమా ఈవెంట్లతో..రేర్ గా అక్కడి అందాల్ని ఆస్వాదిస్తోన్న తీరును వివరిస్తుంది. తాజాగా అమ్మడు కొత్త ప్రాంతాలకు వెళ్తే తానెంతగా ఎంజాయ్ చేస్తుంది అన్న విషయాన్ని రివీల్ చేసింది. ఏద్దైనా కొత్త ప్రాంతానికి వెళ్తే నాతో నేను గడుపుతున్నట్లు అనిపిస్తుంది. ఎప్పటికప్పడు నేను చూడాలను కున్న ప్రదేశాల్ని రాసి పెట్టుకుని కుదిరినప్పడల్లా ఆ ప్రదేశాలకు వెళ్లొస్తా. బాలీ.. క్యాలిఫోర్నియా ..ఆస్ట్రి యా వంటి ఎన్నో ప్రాంతాలు ఇప్పటికే చుట్టేసా. అక్కడ అడవుల్లో ఒంటరిగా నడవడం...సైక్లింగ్ చేయడం.. ఇలా మనసుకు నచ్చిన పనులు చేయడం వల్ల చాలా త్వరగా రీచార్జ్ అవుతుంటా.


ఆ సంతోషాన్ని ఇన్ స్టా వేదికగా అభిమానులతోనూ పంచుకుంటాను` అని అంది. ప్రస్తుతం అమ్మడు అమెరికాలో రీచార్జ్ అవుతుంది. ఇప్పటికే కొన్ని ఫోటోలు కూడా షేర్ చేసింది. అయితే అమెరికాలో చూడాల్సిన ప్రాంతాలు ఇంకా చాలానే ఉన్నాయి. ఆ బ్యూటీని కవర్ చేసి తన మార్క్ కొటేషన్ ఇస్తుందని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు.





# సత్యభామ దీపావళి కి రిలీజ్ కానున్న టీజర్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న కొత్త సినిమా "సత్యభామ". ఈ చిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. "సత్యభామ" చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 11న "సత్యభామ" సినిమా టీజర్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాత బాబీ తిక్క మాట్లాడుతూ - మా "సత్యభామ" సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికి దాదాపు 60 శాతం షూటింగ్ పూర్తిచేశాం. ఇటీవలే హైదరాబాద్ లో కాజల్ అగర్వాల్ పాల్గొన్న కీలక సన్నివేశాల తో పాటు యాక్షన్ సీక్వెన్సులు తెరకెక్కించాం. ఈ నెల రెండో వారం నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభించబోతున్నాము. దీపావళి సందర్భంగా ఈ నెల 11న "సత్యభామ" టీజర్ రిలీజ్ చేస్తాం. వచ్చే సమ్మర్ కు సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ "సత్యభామ"గా మిమ్మల్ని ఆకట్టుకుంటారు. అన్నారు






# డిసెంబర్‌లో కింగ్ ఖాన్ షారూక్, రాజ్ కుమార్ హిరాణి క్రేజీ మూవీ 'డంకీ'..

బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన డంకీ డ్రాప్ 1 ఫ్యాన్స్, ఆడియెన్స్‌కి ఓ ట్రీట్‌లా ఉండింది. కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను ఇది గెలుచుకుంది. స్నేహం, ప్రేమ వంటి అంశాలను బేస్ చేసుకుని నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని హృదయాన్ని ఆకట్టుకునేలా, మనస్ఫూర్తిగా నవ్వుకునేలా డంకీ సినిమాను రూపొందించారు డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాణి. శనివారం డంకీ సినిమా నుంచి మేకర్స్ ప్రధాన తారాగణంగా నటించిన యాక్టర్స్ ఉన్న పోస్టర్‌ను విడుదల చేశారు. దీన్ని గమనిస్తే సినిమాలో షారూఖ్ తో పాటు ఐదు ప్రధానమైన పాత్రల్లో తాప్సీ పన్ను, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్, విక్కీ కౌశల్ కనిపించనున్నారని అర్థమవుతుంది. వీరు తమ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి, వాటిని వాళ్లెలా ఎదుర్కొన్నారనేదే సినిమా అని అర్థమవుతుంది. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్, రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్ కుమార్ హిరాణి, గౌరి ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అభిజీత్ జోషి, రాజ్ కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈ చిత్రానికి రచయితలు. ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదలవుతుంది.

# శ్రుతిహాసన్ ఒంటరి ప్రయాణం ఎందుకో తెలుసా?

శ్రుతిహాసన్ ఫుల్ స్వింగ్ లో ఉంది. వరుస విజయాలతో దూసుకుపోతుంది. సక్సెస్ కి జూనియర్ ...సీనియర్ ఏముంది? అంతా ఒక్కటే అంటూ మార్కెట్ లో కొత్త ఐడెంటిటీని దక్కించుకుంది. `వాల్తేరు వీరయ్య`లో చిరంజీవి..`వీరసింహారెడ్డి` బాలయ్యతో నటించి విజయాలు అందుకోవడంతోనే ! శ్రుతి స్ట్రాటజీ కరెక్ట్ అనిపించింది. అప్పడే మరోసారి అభిమానులకు అర్ధమైంది మల్టీట్యాలెంటెడ్ గాళ్ అని ఎందుకు అన్నారో? శ్రతి హాసన్ ఎంట్రీకి ముందే మ్యూజిక్ బ్యాండ్ మెయింటెన్ చేసింది. సింగర్ గా సత్తా చాటింది. ఆ తర్వాతే నటి అయింది. ఇప్పడన్నీ రకాల పాత్రలతోనూ ఆకట్టుకుంటుంది. ఈ జర్నీతో పాటు ప్రేమ కలాపాల్లోన్న అమ్మడు ముందుటుందని ప్రూవ్ చేసింది. మైఖెల్ కోర్సలే తో బెడిసి కొట్టిన తర్వాత డూడల్ ఆర్టిస్ట్ శంతను హజారికాతో కొత్త స్టోరీ మొదలు పెట్టింది. ప్రస్తుతం యాక్టివ్ లో ఉన్న లవ్ స్టోరీ కూడా అదే. తాజాగా `ది ఐ` అనే ఇంగ్లీష్ సైకలాజికల్ చిత్రంలోనూ నటిస్తోంది. ఇలా శ్రుతిహాసన్ నిత్యం బిజీగా ఉంటుంది. మరి ఇలాంటి టఫ్ షెడ్యూల్ నుంచి ఉపశమనం పొందడం ఎలా అంటే? రొటీన్ నుంచి బ్రేక్ తీసుకుని కొత్త ప్రదేశంలో వాలిపోతుందిట. అలా చేయడం వల్ల శారీరకంగా..మానసికంగా ఉన్న అలసట దూరమై మరింత ఉత్సాహంగా పనిచయగలం అంటోంది. ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణం చేయడం వల్ల స్టప్ ఎంతో తెలుస్తుందిట. ఇతరులపై ఆధారంపడకుండా సొంత పనలు ఎలా చేసుకోగల్గుతున్నాం..అన్ని పక్కాగా చేయగల్గు తున్నామా ? లేదా? అన్నది ఒంటరిగా ప్రయత్నించినప్పడే తెలుస్తుంది అంటోంది. ఈప్రోసస్ లో కొత్త పరిచయాలు..వాళ్లతో మాట్లాడటం.. పుసక్తకాలు చదవడం..సరదాగా షాపింగ్ చేయడం వంటివి ఎన్నో విషయాలు తెలియజేస్తాయంటోంది. అందుకే శ్రుతి హాసన్ వీలైనంత వరకూ ఒంటరిగా ఉండటానికే ప్రయత్నిస్తుందిట.

# నవంబరు 6న 'కోట బొమ్మాళి పీ ఎస్' టీజర్ విడుదల



తెలుగులో అనేక సినిమాలు నిర్మించి సూపర్ హిట్లు, బ్లాక్ బస్టర్లు అందుకుంది గీతా ఆర్ట్స్ 2 సంస్థ. GA2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతి రోజు పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ లాంటి సినిమాలు నిర్మించగా కొన్ని ఇతర భాషలు సినిమాలను కూడా తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ లనుఅందుకున్నారు.తాజాగా మలయాళ సూపర్ హిట్ నాయాట్టు కి రీమేక్ గా కోట బొమ్మాళి పీఎస్ ను నిర్మించింది జీఏ 2 సంస్థ. ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు.తేజ మార్నిదర్శకుడు. శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మోషన్ పోస్టర్ కు చక్కన స్పందన రాగా, ఇటీవల విడుదల చేసిన లింగి లింగి లింగిడి అంటూ సాగిన శ్రీకాకుళం మాస్ జానపద పాటకు కొన్ని కోట్ల వ్యూస్ లభించడంతో పాటు సోషల్ మీడియాలో వైరల్ గా మారి ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ సినిమా టీజర్ నవంబర్ 6న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం ప్రకటించింది. నవంబరు 24న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల చేస్తున్నారు మేకర్స్. పోలీస్ కు రాజకీయనాయకుడికి మధ్య జరిగే పవర్ ఫుల్ పొలిటికల్